42



పశువైద్య గ్రంథమాల 20 వ పుష్పము

# రాక్షసవైద్యము

గ్రంథకర్త:

"అభినవ సహదేవ" ఆయుర్వేద పశువైద్యాచార్య, వైద్యకళా విభూషణ, పశువైద్యగ్రంథమాల, ఆయుర్వేద పశుచికిత్సాలయ సంస్థాపకులు, ఆంధ్ర జాతీయ పశువైద్య విద్యాపీఠ ప్రెసిడెంటు, ఆంధ్ర జాతీయ పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ నగు,

డాక్టర్ యేజెళ్ల శ్రీరాములు చౌదరి,

A. V. L. M. & S., A. M. B. & B.S.

అంగలూరు, కృష్ణాజిల్లా.

1937

[వెల రు 0–8–0.

సర్వస్వామ్యసంకలితము]

బెజవాడ:

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

# విజ్ఞప్తి

నేను సుమారు పదిసంవత్సరములక్రిందట ఆయుర్వేద పశుచికిత్సాలయమును, ఆయుర్వేద పశువైద్యగ్రంథమాలను స్థాపించి అనుభవపూర్వకముగా నపుడపుడు పశువైద్య గ్రంథముల బ్రకటించుచు వార్తాపత్రికలలో వ్యాసములువ్రాయుచు నా శక్తికొలది పశుసేవ చేయుచున్న సంగతి తామెల్లరకును దెలిసియే యున్నది. నేను వ్రాసిన గ్రంథములనుబట్టియు, నా యొద్ద తరిబియతయిన వైద్యులద్వారాను, కరపత్రముల మూలకముగను ఆంధ్రదేశమంతటను ఆయుర్వేద పశువైద్యమును వ్యాపింపజేసితిని.

మరియొక ముఖ్యవిషయ మేమన నేనిపు డొక ఆంధ్ర జాతీయ పశువైద్య కళాశాలను స్థాపించి గవర్నమెంటువారిచే రిజష్టరు చేయించి యనేకమంది పశువైద్యులను తరిబియతు చేయుచున్నాడను. ఈకళాశాల ప్రభుత్వమువారివలన ద్వరలో రికగ్నైజు కానున్నది.

ప్రస్తుత కాలపరిస్థితులనుబట్టి రైతులకును విద్యార్థులకును తదితరులకును అర్థమగునటుల సులభశైలియందు ఇరువది పశువైద్య గ్రంథములను మాపశువైద్య గ్రంథమాలతరఫున

బ్రకటించితిని. మా యాయుర్వేద పశువైద్య గ్రంథమాల యందు వెల్వడిన గ్రంథరాజములం దిదియు నొక్కటి. ఇయ్యది పశుధనాభిమానులగు హైందవులకెల్లరకును హస్తభూషణమని చెప్పనగును.

మా యీగ్రంథములపై గవర్నమెంటు వెటరినరీ, అగ్రికల్చరల్, రెవిన్యూ, ఎడ్యుకేషనల్. డిపార్టుమెంటుల యందలి ప్రముఖులగు నుద్యోగులును, తదితర డిపార్టుమెంటుల వారును జమీందారులును భూస్వాములును మున్నగు వారు పెక్కురు పెక్కు సదభిప్రాయములను నొసంగియున్నారు.

మా యీ గ్రంథముల నాంధ్రులోక మాదరించి ప్రతి పాఠశాలయందును, ప్రతిపుస్తకభాండాగారమందును, కో-ఆపరేటివు సొసైటీలయందును ఉంచి మాపశువైద్య గ్రంథమాల నభివృద్ధికి దెత్తురని విశ్వసించుచున్నారము.

ఇట్లు,

గ్రంథకర్త.

# రాక్షసవైద్యము

## పశువులను పడగొట్టుట

గ్రామాదులలోనుండు రైతులు తమ పశువులకు వ్యాధులు వచ్చునపుడుగాని, తదితర కారణములవలన గాని పశువులను పడగొట్టవలసి యుండును. పడగొట్టుటలో ననేక సులభ మార్గములుగలవు. పశువులు నోరులేని జంతువులుగాన చాలజాగ్రత్తగా త్రాళ్లుగట్టి నెమ్మదిగా పడవేయవలెను. మానవులైనచో వారంతట వారే ఏమందైనను త్రాగుదురు. పశువులు అట్లు త్రాగక గంతులువేయును మరికొన్ని పొడుచును, మరికొన్ని కరచును, మరికొన్నితన్నును. కాబట్టి ఎంత చిన్న పశువునైనను నలుగురైదుగురు పట్టుకొని సూత్రములతో పడవేయవలెను. పడవేయకుండచేయుచికిత్సలు కొన్నియును, పడగొట్టిచేయు చికిత్సలు కొన్నియును గలవుగాన ఏయేరోగములలో నేయేసూత్రముల నుపయోగించవలెనో గ్రహించి చేయవలెను. పశువులను పడగొట్టుటనుగూర్చి నాకు తెలిసినంతవరకు ఈదిగువ నుదహరించుచున్నాను గాన చదువరులు గ్రహించుదురు గాక.

## పడగొట్టునపుడు గమనింపవలసిన ముఖ్యవిషయములు

వైద్యుడు దూరముగా నుండవలెను. రైతుతోనే సాధ్యమైనంతవరకు పడగొట్టించవలెను. అంతకు వీలులేనిచో పడగొట్టు సూత్రములను చెప్పి చేయించవలెను. వైద్యుడు మిగులబలిష్ఠుడుగనుండి పిరికితనములేక ఆపశువుయొక్క గుణములను గ్రహించి తానే స్వయముగా పడగొట్టవచ్చును. పడగొట్టినతరువాత కాళ్ళను కట్టవలసి వచ్చినపుడు మిక్కిలి జాగ్రత్తగా కట్టవలెను. పశువు నిలబడునపుడుగాని, పడుకొనినపుడుగాని వెనుకకాళ్ళదగ్గర నిలుచుండరాదు. అట్టిసమయములందు పశువు చాల కోపముగానుండును. ఆపశువు కోపము పట్టజాలక వెనుకకాళ్ళతో తన్నుటకు ప్రయత్నించుచుండును. అజాగ్రత్తగా నున్నయెడల అది మనుష్యుని ముఖముమీద గాని, పొట్టలోగాని, మూత్రకోశములోగాని తన్నును. కాబట్టి వైద్యుడుగాని, తదితరులుగాని దగ్గరకు పోకుండ వెనుకకాళ్లను నెమ్మదిగా త్రాడుతోలాగుకొని నాలుగుకాళ్లు కట్టవలెను. అట్లు కట్టునపుడు పశువు తనకాళ్ళతో కట్టుమనిషిచేతులను నొక్కును. లేక తలవంచికట్టునపుడు తలమీదకూడ తన్నవచ్చును.

పశువును పడవేసిన తరువాత కాళ్లను కట్టకపూర్వమే పడినదని కొంచెముసేపున్నయెడల తటాలున లేచును. తలభాగముతో మనుష్యులను విసరును. అట్టి సమయములందు అపాయకరమైన దెబ్బలు తగులును.



పశువుపడిన వెంటనే తోకను లోతొడగుండా తీసికొని పట్టుకొనవలెను. దీనినే మడితోకయందురు.

పశువును పడవేసినతరువాత తలను నొక్కిపట్టునపుడు చెవులను బాగుగా తనిఖీ చేయవలెను. తలక్రింద చెవిపడి నలిగినపుడు చెవిభాగమందలి నరములన్నియు నలుగును. అందువలన పశువునకు ప్రాణాపాయము వెంటనే కలుగును. అందుచేతనే మన పెద్దలు పశువు పడగనే చెవిచూడమందురు.

## పడవేయుసూత్రములు

(1) మొదటిపద్ధతి:—ఒక సన్నని మెత్తనిత్రాడుగాని మోకుగాని తీసికొని ఒకచివర కొమ్ములకుగాని, తలకు తగిలించు సికమారునకుగాని, మెడకుపెట్టు పలుపునకుగాని తగిలించి మూపురముపైనుంచి ముందరకాళ్లక్రిందినుంచి పైకి చివరకొనలాగి వెన్నెముకమీదుగా మొరడుదగ్గరనుంచి వెనుక కాళ్లమీదుగా వృషణముల దగ్గరగా త్రాటిని ఉచ్చువేసి ఇద్దరుమనుష్యులు లాగిపట్టిన వెంటనే పడును. అట్టి సమయములందు జాగ్రత్తగా అది పడిపోవునపుడు మనుష్యులు ఆనుకొని, దెబ్బతగులకుండ నెమ్మదిగా పరుండబెట్టవలెను. లేనిచో జబ్బగాని ప్రక్కయెముకలుగాని, విరుగవచ్చును. ఇటువంటి ప్రమాదములు జరుగుచుండును. సాధుత్వములేని ఎద్దులైనచో ఈ పద్ధతి మంచిది.

2 మరియొక పద్ధతి:—పశువును సరిగా నిలబెట్టి ముందు తలకు త్రాడుగట్టి చేతితోపట్టుకొని యుండుటగాని లేక

గుంజకు గాని స్తంభమునకుగాని గట్టి యుంచవలెను. తదుపరి యిదివరకు చెప్పినమాదిరిగనే రెండుభాగములందును, ఉచ్చులు వేయగ మిగిలిన త్రాటిని పడిపోవుభాగపు కాలిపిల్లడెక్కకు ఉచ్చువేసి నెమ్మదిగా చేతితో లాగుచుండినయెడల పడిపోవును. ఈ సూత్రము చాలా మంచిపద్ధతి.

3 మరియొక పద్ధతి:- పశువులను పడగొట్టకుండ 3 గ. బారు, గజము వెడల్పుగల స్తంభములో 10 లేక 8 కఱ్ఱలు రెండువైపుల రెండు బలమైనవి పాతవలెను; పశువుయొక్క తలభాగమును ముందు పాతిన మొదటిస్తంభమునకు కట్టి కఱ్ఱలమధ్యగానుంచి అటునిటూ కదలకుండ వెనుకకాళ్ళను పగ్గముతో వెనుక గుంజకుకట్టి తగినచికిత్సచేయవలెను. ఇంకను పశువు కఱ్ఱలమధ్యను ఉండియుగూడ గల్లంతుచేసినయెడల ఇంకొక మోకుగాని మెత్తని త్రాడుగాని, మెద్దుచుట్టూగట్టిగా త్రిప్పిచుట్టి మెద్దును చికిత్సచేయవచ్చును. ఇంకను కఱ్ఱలు అటునిటు కదలుననియు పశువుబయటికి పోవుననియు ఉద్దేశ్యమున్నయెడల కఱ్ఱలకు అడ్డముగా 2 లేక 3 చోట్ల బలమైన బద్దలు కట్టవచ్చును. ఈ కఱ్ఱలు నునుపుగను బుడుపులు లేకుండగను ఉండవలెను. కఱ్ఱలకు అప్పుడప్పుడు తారు పూయుటమంచిది.

—♦ గేదెను పడగొట్టుట ♦—

ఇదివరకు చెప్పిన జంతువులను పడగొట్టుటకంటె గేదెలను, దున్నలను పడగొట్టుట చాలకష్టము. ఈ జాతి మహా



క్రూరస్వభావమైనది. అందుచేత ముందుకాళ్లకు వెనుక కాళ్లకు బంధములువేసి ఒకసన్నని మెత్తనిత్రాడు వేసికొని రెండువైపుల రెండుకొనలుంచి నెమ్మదిగా యిద్దరుమనుష్యులు లాగవలెను. అట్లు లాగుటవలన పశువు క్రమేపిఒరిగిపడిపోవును. ఈ పద్ధతివలన పశువునకు అపాయముకలుగదు. పడిపోవుననగా ముందు యిద్దరుమనుష్యులు పడిపోవుభాగమునకు ఆనుకొని పరుండబెట్టవలెను. తదుపరి తలను నొక్కిపెట్టవలెను. గేదెగాని దున్నగాని చాల పొగరుగానుండి, అంకెకు రానప్పుడు మొగత్రాడువేసిగాని సిగమారువేసిగాని నొక్కిపట్టవలెను. వాటికొమ్ములు సూదులుగా నుండుటవలనను, త్వరలో ఒకవిధమైనగోరోచనముండుటవలనను మిక్కిలిపొగరుగలదై మనుష్యుని చంపుటకు సిద్ధపడును. బంధము విడిచినప్పుడు పశువుగాబరాపడి మనుష్యుని మీదకువచ్చును. లేదా కొమ్ములతోపొడుచును. ఇటువంటి పద్ధతులన్నియు, బాగుగా విచారించి తర్ఫీతుతో పడవేయుటయో లేక పడగొట్టించుటయో చేయవలయును.

—♦ పశువులను పడవేయుట ♦—।

ఎంతోప్రమాదమైన వ్యాధివచ్చినపుడు ఆవులను గేదెలను పడవేయవలెను గాని మాటిమాటికి పడవేయుటచాల తప్పు. ఎందుచేతనన వీటి యాహారకోశములు చాల నిండుగా నుండును. రక్తమెల్లపుడు పాలుగా మారుచుండును. పొదుగు ఎల్లపుడు కుదురుగా నుండవలెను. నోరు ఎల్లపుడు ఆడించుచుండవలెను. కనుక యిటువంటి సుకుమార జంతువులను మాటి

మాటికిని పడవేయరాదు. పడవేసినను ఎక్కువకాలముంచరాదు. పశువునకు కుడితిపెట్టిగాని, కడుపునిండా నీరుత్రాగునప్పుడుగాని, పాలుతీయకుండ నున్నప్పుడుగాని పశువును పడవేయరాదు. పైనజెప్పిన సూత్రములతో దీనిని పడవేయవలెను.

### —♦ దూడను పడవేయుట ♦—

వీటిని సాధ్యమైనంతవరకు కాళ్లను కట్టకుండగనే కాళ్లనొక్కిపట్టి చికిత్స చేయవలెను. ఎందుచేతనన వీటికాళ్లు చాలా సున్నితముగా నుండును. బిగించి కట్టినచో తిమ్మిరి యెక్కుటయో నరములు తెగుటయో యెముకలువిరుగుటయో తటస్థించును. పైనచెప్పిన జంతువులన్నిటిని పడవేసిన తరువాత తోకనుమాత్రము కాళ్లమధ్యగాతీసి డొక్కమీదుగా ఆనించి పట్టుకొనవలెను. ఇట్లు చేసినచో పశువు కదలజాలదు. దీనిని మడితోక యందురు. తోకను మాత్రము విరువరాదు. గట్టిగానొక్కరాదు. దూడలను పట్టుకొనునప్పుడు అజాగ్రత్తగా నున్నచో కాళ్లతోతన్నును. పట్టుకొనుటకు మనుష్యులు లేనిప్పుడు, నూలుతాళ్లతో కట్టి చికిత్స చేయవలెను.

### —♦ మందులు పోయుట ♦—

పశువులకు వెదురుగొట్టములతోగాని, యిత్తడిగొట్టములతోగాని, వెడల్పుగల సీసాలతోగాని, పోయుట చాల మంచిది. పశువులను నిలబెట్టిపోయుట చాలమంచిది. స్తంభములకుగాని, బండికిగాని, పశువుతల నెత్తుగాగట్టి నోరు తెఱచి



నాలుక నొక్కిపెట్టి నెమ్మదిగా జారవిడువవలెను. చాల మంది మూర్ఖపుమనుష్యులు గొట్టముతో పోయునపుడు దానిమూతి పొడిచియు ముక్కురంధ్రముల గుచ్చియు, అంగిటనాలుకకు పొడిచియు, నానాబాధలు పెట్టుదురు. మరికొందరు వానికి ఊపిరిఆడకుండగనే గొట్టములతో మందులు పోయుదురు. అట్లు పోయుటవలన పశువునకు కొలమారి, ఊపిరాడక, ప్రాణాపాయముకూడ కలుగును. వెదురుగొట్టములకు బుడుపులుగాని, గరకుగాని, పేడులేచుటగాని యుండరాదు అట్లుండిన పోయునపుడు లోపలిభాగమందు పుండుపడి, పశువును బాధించును. సీసాలతో పోయునపుడు మూతి కొంచెము వెడల్పుగను, పొట్ట లావుగను ఉండునటులచూచి పండ్లకు తగులకుండ జాగ్రత్తగా రెండు పెదవులుకలియు భాగమందు పెట్టి నెమ్మదిగా జారవిడువవలెను. ఆ జారవిడుచునప్పుడు, సీసాను కుదించుచుండవలెను. కొందరు రైతులు గేదెలకు దున్నలకు పెద్ద ఆవుదూడలకు మందులుపోయునపుడు మెడ పలుపులు గొంతుకకుపెట్టి స్తంభమునకుకట్టి బంధము వేయక దర్జాగాపోయుదురు. ఇట్లు పోయుటవలన పశువునకు మనుష్యునకు అపాయముకలుగును. ఎందుచేతనన పలుపు మెడకు చుట్టుకొని కుత్తుకనునొక్కిన గుడ్లుతేలవేయును. అట్టి సమయములయందుకూడ పోయుదురు. ముఖ్యముగా గేదెజాతికి ముందుకాళ్లకు బంధమువేసి కొమ్ములకు త్రాడుకట్టి మందు పోయుటకు వీలుగానున్నంత యెత్తున గుంజకుగాని, స్తంభము

నకుగాని, ఆ త్రాడుగట్టి మందులుపోసిన పశువునకు అపాయ
ముండదు. పరుండబెట్టి మందుపోయుట అంత మంచిదికాదు.

## —◆ రాక్షసవైద్యము (Cauterization) ◆—

మన దేశములో ననేకులు తమ పశువులకు ఏవ్యాధి
వచ్చినను ఆరంభములోనే వాతలు వేయు దురాచారము చాల
కాలమునుండి తటస్థించుచున్నది. రాక్షసవైద్యమనగా వాతలు
వేయుట. వాతలువేయుటనగా కాల్చుట. ఇంకను తమపశువు
లకు దృష్టిదోషముపోవుననియు ఎట్టివ్యాధులు రావనియు నుద్దే
శముతో వాతలు వేయుచున్నారు. ఇట్లు చేయుట చాల పొర
బాటు. పశువునకు వ్యాధి తగిలిన వెంటనే చికిత్సచేయవలెను.
అంత మేరకుతగ్గనిచో కడపటిచికిత్స కొన్ని వ్యాధులకు ఈరాక్షస
వైద్యమనియే నాయుద్దేశము. వ్యాధి తగులకుండ మంచి పశు
వులకుకూడా రక్షలువేయుదురు. గురక యను వ్యాధి గ్రామ
ములో నున్నప్పుడు మంచిపశువుల కన్నిటికి కంఠముక్రింద
మూడుగీతలుగాకాల్చుదురు. ఇట్లుచేయుటవలన లాభమెంతవర
కున్నదో మాకు తెలియబరచిన మేముకూడ ఆచరణలో బెట్ట
గలము. సామాన్యముగా పశువులకు సంభవించు వ్యాధులలో
చాల భాగము ఏచికిత్సయు చేయకుండగనే తగ్గిపోవును. ఇటు
వంటి వ్యాధులకు కూడ వాతలు వేయుచుందురు. అనవస
రముగా రోగనిదానమే తెలియక వాతలు వేయుట తప్పు.
కాబట్టి లోకబాంధవులు దీనదయార్ద్రహృదయులు పశుపో
షణ పరాయణులునగు రైతుసోదరులందరును పశుసంతానాభి
వృద్ధికై పలువిధముల ప్రయత్నించి అనవసరముగ వాతలు



వేయు దురాచారమును రూపుమాపి దేశాభివృద్ధికై సాయ
పడుదురుగాక.

ఈ చికిత్సయందు రెండువిధానములుగలవు. అందులో
నొకటి పశువున కేకీలునకైనను, కన్నునకైనను నొప్పి చేసి
నప్పుడు ఆస్థలమునందే కాల్చుట; రెండవది పశువుఏదేనొక రోగ
మును పొందినపుడుగాని లేక యేకారణముచేతనైన కృశించి
నప్పుడుగాని దానియొక్క తత్వమును బాగుచేయు నుద్దేశ
ముతో శరీరమంతయు కాల్చివేయుట-వీటినే పిఠాపురపుకాల్పు
లందురు. కొందరు ఈ కాల్పులను పశువు అందముకొరకే
కాల్చుదురు. ఇట్లువేయుట చాలపొరబాటు.

## —◆ వాతలనుగూర్చి పటముల వివరము ◆—

ఈగ్రంథములో రైతులకు విపులముగా తెలియు లాగున
ఆయారోగముల వాతలనుగూర్చి తెలిపితిమి. వాతలు వేయు
టలో అనేకమంది అనేకరకములుగా వేయుదురు. మరికొందరు
వారి యిష్టప్రకారము ఎక్కడ వాపున్న అక్కడనే కాల్చుట
కూడా జరుగుచుండును. ఇంక కొందరు పశువులకు జబ్బువచ్చిన
దనగానే దాలిపెట్టి కాల్చెదరు. కాబట్టి మేము అనేకమంది
పశువైద్యులతో సంప్రదించియు వారు వేయుచుండగా ప్రత్య
క్షముగా చూచియు, పూర్వ తాళపత్ర గ్రంథములను
చూచియు, మాయనుభవము మీాద చికిత్సలు చేసియు ఈ పట
ములను చిత్రించితిమి. పశువు శరీరములోనుండు రక్తనాళములు
నరములు మున్నగునవి పరీక్షించి వాతలు పెట్టవలెను గాని
అనవసరముగా పెట్టినయెడల ఒకవేళ తాత్కాలిక చికిత్సగా

శాంతించినను తదితర జబ్బులు రావచ్చును. ఇందు చూపించిన పటము లేయేరోగములకేయే చికిత్సలు చేయవలెనో నేను వ్రాసిన ప్రకారము చేయగలందులకు రైతుసోదరులను కోరుచున్నాను. ఇంతియే గాకుండ దేశమునందనేకవిధముల స్వదేశీయ విదేశీయ వైద్యులు అక్కడక్కడ నున్నారు. వీరిలో వీరికి అసూయలు. అయినది కానిది, కానిది అయినది యని సంభాషణ చేయువారు కూడ గలరు. మరికొందరు నిజమని తెలిసియు అనవసరముగా కాలయాపన చేయుదురు. కాబట్టి మీరు పశువైద్యము చేయవలెనని కోరిక యున్నయెడల ఈగ్రంథములో చెప్పిన ప్రకారము ముందు చికిత్సలుచేసి తరువాత వాతలువేసి మీపశువుల రక్షించుకొనగలందులకు ప్రార్థించుచున్నాము.

## —♦ వాత లెప్పుడు వేయవలెను ♦—

పశువునకు రక్తసంబంధమైన అనగా గురక, దొమ్మలు, కుందేటివెఱ్ఱి మున్నగు రోగములు వచ్చినప్పుడు వెంటనే మేము చెప్పిన విధముగా కాల్చుటమంచిది. వాతలువేయుటకు ముందు సమానమైన స్థలముచూడవలెను. అక్కడనే 10 గజముల దూరములో పిడకలతోగాని, బొగ్గులతోగాని దాలివేసి దాలిలో వాతలువేయు పనిముట్లుపెట్టి నిప్పుఅంటించవలెను. ఆ నిప్పునకు దగ్గరగా తదితర పశువులుగాని గడ్డిమొదలగునవి గాని యుంచరాదు. కాల్చునపుడు ఒకవిధమైన దుర్వాసన గల పొగ బయలుదేరును. అప్పుడక్కడ తదితరపశువు లున్నయెడల ఈ పొగ నవి పీల్చి ఆ వ్యాధియే తగులవచ్చునని యొక



పశుశాస్త్రజ్ఞుడు చెప్పుచున్నాడు. మనుష్యులకుకూడా నీవ్యాధి సోకునని చెప్పుదురు. నిప్పంటించినతరువాత కొలిమి తిత్తితో గాని, చేటతోగాని బాగుగా విసరుచు పైన తడిఊకపోయుచు బాగుగా ఎఱుపురంగు వచ్చునట్లుగా పనిముట్లను కాల్చవలెను. తదుపరి గోనెచేగాని, ముతకగుడ్డచేగాని పనిముట్లను పట్టుకొని జాగ్రత్తగా గుర్తులుపెట్టినచోట వేయవలెను.

## —♦ పశువును పడగొట్టుట ♦—

వ్యాధిచేనున్నపశువునకు అగ్నిని చూపించరాదు. అట్లు చూపించినయెడల దానికొకవిధమైన భయము కంపము కలిగి సరిగా పండుకొనజాలక గంతులువేయును. ఈ గంతులు వేయుటవలన నింక రోగ మెక్కువగును. కాబట్టి తటాలున తీసికొని పశువును నెమ్మదిగా పడగొట్టి కాళ్ళుకట్టి ఎఱ్ఱగా కాలిన పనిముట్లచే వాతలువేసిన పశువునకేమియు నపాయము రాదు. వ్యాధి ముదిరినతరువాత కాల్చినయెడల వెంటనే చనిపోవును.

## —♦ వాతలువేయుమనిషి యెట్లుండవలెను ♦—

వాతలువేయు మనిషి భగవంతుని ప్రార్థించుకొనుచు, తదితరులతో మాట్లాడక పనిముట్లపిడులు గోనెగుడ్డతో పుచ్చుకొని వాతలువేయవలెను. కాల్చినచోటనే కాల్చక ఎక్కువ సేపు పరుండబెట్టక పశువుయొక్క మంచిచెడ్డలు అనగా వాతలువేసినప్పుడు పశువుఏమిచేయుచున్నది తెలిసికొనుచు కాల్చవలెను. దానిదగ్గర ప్రత్యేక మొకరిద్దరు మనుష్యుల

నుంచి పనిముట్లు బాగా కాలుచున్నది లేనిది తనిఖీచేయుచుండవలెను. వాతలు వేయుమనిషి కట్టుపంచెలు గట్టిగా కట్టుకొని చెంగులను తొడలవరకు దోపవలెను. చొక్కా తొడుగుకొనరాదు. బనియనుమాత్ర ముండవచ్చును. కాలుచున్న పనిముట్లు పశువుదగ్గరకు తెచ్చునప్పు డెవరిని ఆయా భాగములం దుంచక దూరముగా నుంచవలెను. వాతలు వేసిన తరువాత పనిముట్లను బురదలోగాని పేడలోగాని గ్రుచ్చవలెను.

## —♦ వాతలు వేయునపుడు గమనింపవలసినవిషయములు ♦—

పశువునకు వాతలుపెట్టుటకు పూర్వము పేడచేగాని మట్టిచేగాని మేము చూపించిన ప్రకారము గీతలుగీయవలెను. తరువాత ఆ గీతలు ప్రకారము వాతలువేయుచున్నది లేనిది పరీక్షించవలెను. పనిముట్లు సరిగా కాల్చకుండ వాతలువేసినప్పుడు అవి బాగుగా కాలినవోలేవో చూడవలెను. అట్లు కాలనియెడల వాటినితీసి మరల బాగుగా కాలినవాటిని తీసికొనిరావలెను. పశువు కడుపుబ్బినదా, దగ్గుచున్నదా, ముక్కుచున్నదా మొదలగునవి గ్రహించవలెను. వాతను బాగుగా పండగాల్చవలెను.

## —♦ ముంతకాల్పులు ♦—

కొందరు పశువైద్యులు లంబాడీలు మున్నగువారు తమ మందలలోనున్న పశువులకు ముంతకాల్పులు వేయుదురు. పశువున కేరోగము సంభవించినను కాళ్ళనొప్పులకు బెణుకులకు అన్నివిధములైన వాపులకు ముంతకాల్పులు కాల్చుదురు. చిన్న మూతిగల మట్టిపిడతనుగాని ఇటుకపిడతనుగాని తెచ్చి మూతిభాగము అగ్నిలో పెట్టి తీసి వెంటనే ఆభాగముతో గుండ్రముగా వాతవేయుదురు. ఈ విధముగా ఆయా భాగములకు తగిన పిడతలు తీసికొని కాల్చుదురు. ఈపద్ధతి కూడ మంచిదియేగాని అనవసరముగా కాల్చుటకు మాత్రము మేము సమ్మతింపము; అవసరమైనవాటికి చేయవచ్చును.



## —♦ పనిముట్లు ♦—

మన రైతులు తరచుగా గడ్డపలుగులు, కొడవళ్లు, చువ్వలు నుపయోగించెదరు. ప్రత్యేకముగా పశువులకు పసికివచ్చు పనిముట్లు చేయించి ప్రతిరైతు ఉంచుకొనుట మంచిది. గుండ్రముగా వాత వేయవలసినపుడు కొడవలిచేగాని చువ్వతోగాని కాల్చిన యెంత అందముగా నుండునో మీకే తెలియును. కాబట్టి గుండ్రముగా కావలసినప్పుడు గుండ్రనిపనిముట్లు ఏటవాలుగా కావలసినప్పుడు యేటవాలుగానుండు పనిముట్లు మున్నగునవి చక్కగాచేయించి యుంచుకొనవలెను. ఉక్కుచే చేసిన పనిముట్లు మంచివి. ఒకపశువును పనిముట్టుతో కాల్చినప్పుడు వాటిని శుభ్రముగా కడిగి తదితర పశువుల కవుసరము అగునప్పు డుపయోగించవలెను. ఇంకను నాపనిముట్లు పదును లేనివిగను, కోణములు లేనివిగను, సమానమగు బరువు కలిగినవిగా నుండవలెను.

## —♦ వాతలు మానుటకు మందులు ♦—

వాతలు వేసిన పుండ్లమీద ఈగలను వాలనీయరాదు.

పశువులపుండ్లకు నీరుగాని, తేమగాని తగులరాదు; తదితర పశువుల దగ్గర కట్టరాదు. కాకులను పొడువనీయకుండ చూడవలెను. చీముపట్టినపుండ్లకు అయిడోఫారము ఉపయోగించవచ్చును. ఎరుపు పుండ్లకు టించర్ అయోడిన్ ఉపయోగించవచ్చును. లేక పటికపొడి వెన్నపూస కలిపి నాలుగైదు దినములు రాయవచ్చును. నీలికొబ్బరినూనెలో మందు కలిపి వానితలపుండ్లకు అప్పుడప్పుడు రాయవచ్చును. వేపనూనె, ఫినైలును కూడ రాయవచ్చును.

—♦ దొమ్మకు రక్షలు (Anthrax) ♦—

పశువు ఎడమప్రక్క బజీ ఎముకలసందుననను, ఎదరాలలోను, తోకక్రిందను, ముక్కురంధ్రముల మీదను వాతలు వేసిన తప్పక కుదురును. లేక మూతిమీద మూడుచుక్కలుగాని, మూడు అడ్డగీతలుగాని, ఎదరాలలో రెండుచుక్కలును, తోకమట్టక్రింద ఒకఅడ్డగీత, ముచ్చిలిగుంటలో ఒకచుక్క వేయవలెను. పండగాల్చవలెను. పశువు నాలుక తెరచి కఫము తన్నుచున్నప్పుడు వాతలువేసినను లాభములేదని ముమ్మాటికి గ్రహించుడు. ఇట్టి సమయములందు వాతలు బలవంతముగా వేసినను ఆ బాధకోర్వలేక అంబాయని అరచుచు మరణించును. వాతలువేయునపుడు పశువును బలవంతముగా త్రొక్కరాదు. ఎందుచేతననగా దొమ్మసోకినపశువుకడుపు ఉబ్బును. నరములు లాగుచుండును. కన్నులను త్రిప్పుచుండును గాన జాగ్రత్తగాచూచి రక్షలువేయుటమంచిది. ఈ వ్యాధి తగిలిన పశువును నెమ్మదిగా మెత్తని ప్రదేశమందు పడవేయవలెను, గాని



మీ యిష్టమువచ్చినటుల పడవేసిన దానిబాధ భగవంతునికే ఎరుక; రెండు మూడు కొడవళ్లను, ఒక గడ్డపలుగును రెండు సన్నని చువ్వలును తెచ్చి ముందు అగ్నిలో ఇదివరకు చెప్పిన ప్రకారము కాలనిచ్చి పైనచెప్పిన వాతలు వేయవలెను.

—♦ మిడిదొమ్మ (Anthrax) ♦—

ఈదొమ్మకూడ ప్రమాదకరమైనదని అనుభవ పశువైద్య చింతామణిలో చెప్పబడినది. మూతిమీద వాపుపుట్టుచున్నదనగానే రక్షలు వేయవలెను. కాని ఆలసించిన లాభము లేదని గ్రహించుడు. ఇటువంటి వ్యాధులు సోకినప్పుడు వెంటనే వాతలు వేయవలెనని కోరికయున్నను దాని పడవేయుటకు గాని, పట్టుకొనుటకుగాని మనుష్యులు దొరకరు. అట్టి సమయములందు వ్యాధి ముదిరి చనిపోవచ్చును. గాన సోకిన వెంటనే మిడిదొమ్మకు వాతలువేయుట మంచిది. సామాన్యముగా చక్కని వయస్సులోనుండి గారాబముగా పెంచుకొనిన కోడెదూడలకే ఈదొమ్మ తగులును. నాఅనుభవముమీద ఈవ్యాధి సోకినపశువులను చూడగా అవిజెందు బాధను చూచి నేనే చాల విచారపడితిని. వ్యాధి తగిలిన వెంటనే వాతలు పెట్టుట మంచిది. పశువైద్యులలో అనేక రకములుగా నుందురు. ఎవరి యిష్టప్రకారము వారు వాతలు వేయుదురు. ఒకరువేసిన వాతలను మరియొకరు ఆక్షేపించుదురు. ఇది చాల పొరబాటు. ఆరంభములోనే మీరు అనుభవము గల వైద్యులెవరున్నారా! వాతలు వేసినందువలన ఎన్ని కేసులు నెమ్మదించినవో శాస్త్ర జ్ఞానమేమైన నున్నదా యను విషయములు తెలిసికొని ఆ

వైద్యునిరప్పించి భారమంతయు ఆవైద్యుని మీాదనేవేసి రక్షలు వేయించవలెనుగాని అందర వైద్యులను రప్పించి పోట్లాడు కొనమనిచెప్పి మీాపశువునకుమాత్రముఅన్నిచికిత్సలు చేయించ వద్దని నాప్రార్థన.

మిడిదొమ్మకు మూతిమీాద పుట్టు వాపునకు ఒక గరి టెచే ఆరంభములోనే కాల్చి తరువాత కొమ్ములదగ్గరనుంచి ముక్కు రంధ్రములపైపుట్టువాపు పైభాగమువరకు రెండు వరుసలుగా చుక్కలు పెట్టవలెను. పశువు యెడమ భాగపు బజ్జి ఎముకల మధ్య భాగమున ఒక అడ్డగీత గీయవలెను. ఎదరా లలో ఒక చుక్కవంతున పెట్టవలెను.

—♦ నెఱడిదొమ్మ (Anthrax) ♦—

ఈ వ్యాధినే అనేకమంది అనేకరీతులుగా నుండునని తలంచి చికిత్సలు చేయుచుందురు. పశువు దేహములో నెరడు (Spleen) అను భాగముండును. ఈ భాగము క్రమేపి ఉబ్బి ఒకనెలదినములలో చనిపోవును. ఆరంభములో రోగ నిదానమును గ్రహించి ప్రక్కటెముకలలో చిరుతగాని, తది తర కఱ్ఱవంటి పనిముట్టుచేగాని అప్పుడప్పుడు కొట్టుచు చింతామణిలోనున్న ప్రకారముగాని, పశుచికిత్సాసారమను గ్రంథములోగాని చూచి చికిత్సలుచేయుడు.

అంతకు తగ్గలేదని అనుమానమున్నపుడు మూతిమీాద మూడుగీతలు, ప్రక్కటెముకలచుట్టు రెండు లేక నాలుగు గీతలు, కుడిడొక్కలో ఒకచుక్క, ముచ్చిలిగుంటవద్ద ఒక ప్లస్‌గుర్తు పెట్టవలెను.



—♦ నాలిదొమ్మ, చలిదొమ్మ (Anthrax) ♦—

ఈ వ్యాధులకుకూడ ఎన్నిచికిత్సలుచేసినను తగ్గక వాతలు వేయుటవలన తగ్గునని అపేక్షయున్నయెడల ఇదివరకు చెప్పిన దొమ్మకు వేయురక్షలనే వేయుడు.

—♦ నెఱడిదొమ్మకు మఱియొక చికిత్స ♦—

దబ్బనము నిప్పులోకాల్చి ఎడమప్రక్క నాలుగువేళ్ల వెడల్పున వాత వేయవలెను. దానిమీాద నూనెకాచి పోసిన తగ్గును. తరువాత ఎనిమిదిగీతలుగ వాతపెట్టిన తగ్గును.

—♦ గురక (Hemorrhagic Septicemia) ♦—

ఈ వ్యాధికూడ చాల ప్రమాదకరమైనదని ఇదివరకే తెలుపబడియున్నది. దీనికి సోకినవెంటనే కంఠమువద్ద మూడు గీతలును, ముచ్చిలిగుంటలో ఒకచుక్కయును ఎదరాలలో రెండుచుక్కలును పెట్టవలెను. ఎక్కడవేసినను వేయక పోయి నను కుత్తుకదగ్గర నున్న వాపుమీాద మాత్రము తప్పకుండ వేయవలెను. ఈ వాపు బాగుగా ఉబ్బి చల్లదనముగా నుండి గోండ్రు ఎక్కువగా నున్నచో కాల్చుట అనవసర మనియు, ఆపశువు బ్రతుకుట దుర్లభమనియు తలంచవలెను.

—♦ జబ్బవాపు (Black quarter) ♦—

ఇదికూడ చాల ప్రమాదమైన వ్యాధి. శరీరభాగము నందే భాగములో ఈవాపు పుట్టునో అచ్చట రక్షలు వేయు టత్యవసరము. ఇట్లు రక్షలు వేయుచు వచ్చినయెడల వాపు

పైకి పోజాలక నిలిచిపోవును. ముంతకాల్పులుగాని లేక కుండ కాల్పులుగాని వేయవలెను.

—♦ గర్భశూల, ఊదు మట్లు (Colic) ♦—

ఈ వ్యాధులకు పశువు బొడ్డుదగ్గరనుంచి రెండు డొక్కల భాగములకు సూటిగా రెండుగీతలు గీయుచు డొక్కలో కలియు గీతకు పంగనామాలు పెట్టురీతిగా రెండు గీతలు పెట్టవలెను.

—♦ ఉబ్బసము ( Asthma) ♦—

ఈవ్యాధికి ఎన్ని చికిత్సలుచేసినను తగ్గనప్పుడు ఈదిగువ చెప్పిన రీతిగ రక్షలు వేసిన యెడల కొన్నిటికి తగ్గవచ్చును. నొసలునుండి మూతివరకు చుక్కలు నాదుగైదు పెట్టుము. ముందరి జబ్బలమీద తొమ్మిది చుక్కలు పెట్టుము. ఎదరాలలో రెండుచుక్కలు పెట్టుము.

—♦ కుండేటివెఱ్ఱి (Gidness) ♦—

ఇది విచిత్రమైనవ్యాధి. దీనికి ఆరంభములోనే రక్షలు వేయుటత్యావసరము. ఎందుచేత ననగా మెదటిలోనుండు రక్తము ఉడుకెత్తుటవలన పశువు పిచ్చిఎత్తినదానివలె గంతులు వేయునుగాన వెంటనే కొమ్ములచుట్టును, ముచ్చిలిగుంటలోను చుక్కలు పెట్టవలెను. అంతకు తీవ్రముగా నున్న యెడల నొసటినుంచి ముక్కురంధ్రముల పై భాగమువరకు చుక్కలు పెట్టవచ్చును.



—♦ కంటిపువ్వులు ♦—

కంటిలో పువ్వులు వేసినపుడు ఎన్ని చికిత్సలు చేసినను తగ్గనప్పుడు కంటిచుట్టు రక్ష వేసిన కొన్నిటికి తగ్గును.

—♦ కల్లవాపులు (Swellings) ♦—

ఈ వాపులలోకూడ ప్రమాదకరముగా నున్న యెడల ముంతకాల్పులుగాని, చుక్కలుగాసి, చక్రాకారముగాగాని ఆవాపుయొక్క లక్షణములనుబట్టి వేయవలెను.

—♦ కాళ్లవాపు ♦—

మోకాళ్ళవద్దగాని, మోకాలు చిప్పలమీదగాని గట్టి వాపులుపుట్టి ఎన్ని చికిత్సలుచేసినను తగ్గనప్పుడు చుక్కలు పెట్టవలెను. మోర్లువాపులకుగూడ రక్షలువేయవచ్చును.

—♦ మాదలు ♦—

చెవిమీదగాని, కొమ్ముమీదగాని, పార్శ్వపుమీద
గాని పుట్టినప్పుడు నెమ్మదియగుట కష్టమని తామెల్లరకు
తెలిసియేయున్నది. కొమ్ముమీదకు ఇంతవరకు సరియైన
మందులేదనియే నా యుద్దేశ్యము. అనేక ఎద్దులను పరీక్షించి
తగిన చికిత్సలుచేసితిని. ఏమియు ప్రయోజనములేకపోయెను
అట్టి సమయములందు కొందరు మూర్ఖపు మోటుపశువైద్యుల
కొమ్మునుకోసి సారాయిపోసి గడ్డపలుగులచే కాల్చుదుర
ఇట్టి ఘోరములెన్నియో చేయుదురు. వీటివలన నేమియ
లాభములేదు. కొందరు నేను నెమ్మదిచేసెదనని చెప్పి డాంబి
ములుచేసి ఏఅయిదో, ఏపదో రూపాయలు జేబులోవేసికొ

వెళ్లుదురు. మరి కొందరు తమదగ్గరనుంచుకొని నెమ్మదిచేసెదనని చెప్పి కొంత పైకము తీసికొని 'తగ్గలేదు నన్నేమిచేయమనెద' వని రైతునకు చెప్పి తాను ఆ పశువును తోలుకొరకైనను కటికవాండ్రకు అమ్ముదురు. ఇటువంటి ఘోరము లెన్నియో ఈ దొంగివైద్యులు చేయుదురు. నేనుకూడ కొమ్ముకోసి ఆరు నెలలవరకు రాకుండ నెమ్మదిచేయగలను. అట్లు చేయుచున్నాను గాని మరల వెంటనే కొమ్ము మొదటనుంచి సెలలు వేసి కుళ్లి దుర్వాసనవేసి పశువు బాధపడుచుండును. కాని లాభమేమియు లేదు. దానికర్మ, రైతుకర్మయని దానిని ఏ అరణ్యములకో తోలుదురు. ఇవన్నియు నా ప్రత్యక్షానుభవములు. మాదలలో కూడ రకములున్నవిగాని వాలినమాదకు బ్రహ్మదేవుడుకూడ చికిత్సచేయలేడని నా అనుభవముమీద చెప్పుచున్నాను. కాని అట్టి పశువును ఏ అరణ్యప్రాంతమునకో తోలినయెడల అవి తిను ఆకులనుబట్టిగాని తదితరగడ్డి జాతులను బట్టిగాని నెమ్మదియైనచో నెమ్మది కావచ్చునుగాని ప్రత్యేకముగా నింతవరకు మందు కనిపెట్టినవారులేరని చెప్పగలను. మున్ముందు ఎవరైనా ఈ వ్యాధికి తగిన మందును కనిపెట్టినచో వారికనేకనమస్కారము లర్పించగలను. మాదయైనకొమ్మును ఆరంభములో కోసి రక్తమెక్కువ ప్రవహించకుండ పనిముట్లతో కాల్చి తగిన మందు వేయవలెను.

చెవిమాదకు కూడ చెవిచుట్టుకాల్చవచ్చును, గాని ఎన్ని చికిత్సలు చేసినను తగ్గనప్పుడు కాల్చవలెను. ఆరంభములో మాత్రము కాల్చరాదు. చెవిమాదకు తాలూకా,



ఫిర్కా పశువుల డాక్టర్ల సలహాతీసికొనుట మంచిది. పార్శ్వపుమాదకు కాల్చుదురు. దీనికి మాత్రము ఆరంభములోనే కాల్చవచ్చును. ఆయాభాగములకు ఈ తాకు కాల్పులు వేయుట మంచిది.

—♦ నిలువుకండ్లకు ♦—

పశువులకు నిలువుకండ్లు పడియున్నపుడు ముక్కురంధ్రములపైన మూడు గీతలు గీసిన తగ్గును.

—♦ మిడిలేక అఱ్ఱుపట్టు ♦—

ఎద్దుముక్కు మొదలు తోకకొనవరకు కొలిచి ఆకొలత మధ్యభాగమేచోట తాకునో ఆతావున రక్షలు పెట్టిన తగ్గును.

—♦ ఉండెజారుట ♦—

పశువునకు ఉండె జారినప్పుడు స్వస్థానమునకు బలవంతముగా త్రోసివేసి దానిచుట్టు చక్రాకారముగ రక్షవేసిన ఆభాగమంతయు బిగియును.

—♦ పాలదొమ్మ ♦—

దూడలకు కలుగు పాలదొమ్మకు రెండు బరిప్రక్కలను రక్షలు వేయవలెను.

—♦ పాతనొప్పులు (Old Pains) ♦—

పశువు జబ్బలోగాని, తుంటిలోగాని, తదితరభాగములందుగాని నొప్పిపట్టినయెడల జాగ్రత్తగా పరిశీలించి ఏభాగములో నొప్పియున్నదో, అది ఎంతకాలమునుంచి యున్నదో, దాని

కేమేచికిత్సలు చేసినారో మున్నగు విషయములన్నియు గ్రహించి చికిత్సలు చేయవలెను.

ముందుకాళ్ళలో నొప్పులు పట్టి ఎన్ని చికిత్సలు చేసినను తగ్గనపుడు ఎడమకాలునొప్పికి కుడిచెవికిని, కుడికాలి నొప్పికి ఎడమచెవికిని ఒకఇత్తడితీగె 8 అంగుళములది తీసికొని చెవి మొదటభాగమునుంచి ఒకబెత్తెడు రెండువేళ్ల కొలత కొలిచి నరములు తేలుచున్న చెవికిగుచ్చి కడియమువలె వంచవలెను. తరువాత నొప్పిగల స్థానమునకు దొండాకు పసరులో తగినంత మంచినూనె వెన్నపూసకలిపి బాగా మర్దన చేయవలెను. ఈరీతిగా వారముదినములు చేయవలెను. ఈ నొప్పి నెలదినములలో తగ్గగలదు. అంతకు తగ్గనిచో ఏభాగమందు నొప్పియుండునో అభాగమున రక్షలు వేయవలెను.

ఇటువంటి నొప్పులకు పొక్కుమందులు వేసిన కొన్నిటికి తగ్గును; లేక మాఫిర్కాఆయుర్వేద పశువులడాక్టర్‌తో సాలిసైలస్ యింజెక్షన్ యిప్పించిన తగ్గును.

## ఇంజెక్షన్సు (Injections)

పశువులకిచ్చు మందులు జీర్ణకోశముగుండ పోయి అక్కడ జీర్ణించి క్రమముగా ఆహార సారములో కలిసి రక్తములోనికి పోయి గుణమిచ్చుట అందరకు తెలిసిన విషయమే. ఈ యింజక్షన్సును జాగ్రత్తగా రోగనిదానములను గ్రహించి శరీరశాస్త్రభాగములను తెలిసికొని చేయవలెను. ఇప్పటి నవనాగరకతపరిస్థితులనుబట్టి లోపలకు మందులను యిచ్చినను,



యివ్వక పోయినను, డాక్టరుగారు యింజక్షను ఇచ్చినారంటే వ్యాధి తగ్గినదనే రైతుల మూఢనమ్మక. అందుకనే డాక్టరులకు డాబుసరి కావలెను. ఆంగ్లేయవైద్యములో రక్తములోనికి ఆయా రోగములకు సంబంధించిన మందులు ఎక్కించిన త్వరగా కుదురునని నమ్మక కలదు. ముఖ్యముగా అంటువ్యాధులకు ఇంజక్షన్సు అత్యవసరమని గ్యారంటీగా చెప్పవచ్చును. ఔషధము తొందరలో గుణము కలుగ జేయవలెననిచో దానిని శరీరమార్గము లోపలికి పంపుట ఎక్కువ లాభకారియని పండితవేత్తలు కనుగొన గలుగుదురు. ఇంతకు పూర్వమే ఆయుర్వేద పశువైద్య శాస్త్రనిర్మాతలగు మన ఋషులు రక్తము లోనికి మందు నెక్కించు విధానమును వస్తికర్మయని వాడుటవలన యిచ్చుట యింజెక్షన్ అను పదమునకు వస్తి అను పదము ప్రయోగింపబడినది. రోగపశువు ఆహారము లోనికి తీసికొనలేని స్థితియందున్నపుడు వ్యాధి ఉద్రేకముగానుండి ఔషధము జీర్ణించి రక్తనాడులలోనికి వచ్చి పనిచేయునంతటి విరాళము లేనప్పుడు ఈ వస్తికర్మ చాల ఉపయోగించును.

## వస్తికర్మను శుభ్రము చేయుట

ఇంజెక్షను యిచ్చుటకు పూర్వము సిరంజి శుభ్రముగా నున్నదో లేదో, అదివరకేమైన మందులుదానితో వాడియున్నామో లేదో, సూదుల మొనలు సరిగానున్నవో లేవో తుప్పుపట్టినవో లేవో సరిగాజూచి వాడవలెను. వాడుటకు పూర్వము సూదులను లోపన్సులో వేసి కాచి శుభ్రముగా యింజెక్షన్ ఈయవలెను. ఈ పుల్లచే లోపలకు గుచ్చి

యింజెక్షన్ యిచ్చు సిరంజిలు చాల గట్టిగా సున్నితములుగా నుండవలెను. వీటిలో 20 C. C. సిరంజిలు. (C. C. అనగా క్యూబిక్ సెంటీమీటర్సు యందురు.) 10 C. C. సిరంజీలు యింకను అధికము కావలసియున్న యెడల 40 C. C. సిరంజీలు మొదలు 100 C. C. సిరంజీవరకుండును. ఇటువంటి సిరంజీలు వగరు నీటినెక్కించుటకు ఉప్పునీటినెక్కించుటకు ఎనిమా ఆయిల్సు నెక్కించుటకు ఉపయోగించబడును. ముఖ్యముగా పశువులకు సంభవించు వ్యాధులకన్నిటికి 20 C. C. రికార్డు సిరంజీతోనే యింజెక్షను చేయుట చాలమంచిది. గ్లాసుసిరంజీలతో చేయవచ్చునుగాని వెంటనే బ్రద్దలగును. యింజెక్షన్ చేయుటకు ముందు మందులను తయారుచేసికొని చక్కని పింగాణి డిప్పలుగాని కొలత గ్లాసులుగాని వాడవలెను. ఇంజెక్షను చేయునప్పుడు, సీసాలోమందు రాడ్డుతో లాగునప్పుడు నెమ్మదిగా లాగవలెను. కాని త్వరితముగా లాగినచో నీరు యెక్కదు. గాలిబుడగలు లేకుండ పిచికారిని చూడవలెను. ఈగాలి బుడగలు మందులో కలిసియున్న యెడల అపాయము కలిగించును. కాబట్టి కొన్నిచుక్కలను మందు సూదికిగల రంధ్రమునుండి, వెడలిపోవునటుల సిరంజిరాడ్డుతో అనగా పిచికారిలోని కడ్డీతో పైకెక్కించి పనులు చేయవలెను.

### —♦ హైపొడర్మిక్కు యింజెక్షన్ ♦—
### (Hypo-dermic Injection)

అనగా చర్మవస్థి ఇంజెక్షను. అనగా, వస్థిఅనగా చర్మము క్రింది రక్తమందు చేయబడును.



### —♦ ఇంట్రిమస్కులర్ ఇంజెక్షను ♦—
### (Intra - Muscular Injection)

ఈ యింజెక్షను మాంసకండరముల క్రింది రక్తమందు చేయబడును.

### —♦ వస్థికర్మకు ముందుచేయుపని ♦—

పశువుయొక్క ఏయే భాగమునకు ముందుగా ఇంజెక్షన్ చేయువలయునో ఆ భాగమును సీకాయనురుగుచేగాని, కుంకుడుకాయ నురుగుచేగాని, కార్బాలిక్ సోపుచేగాని శుభ్రముగా కడిగి, వెండ్రుకలున్న యెడల కత్తిరించి టింక్చర్ అయోడిన్ గాని, స్పిరిట్ గాని ఆ భాగమునకు రాచి సూదిని గుచ్చవలెను. ముందు సీసాలోని రసమును సిరంజిచే తీసికొని సూదిని రసములోనుంచి పైకెత్తి నొక్కవలయును. అట్లు నొక్కినపుడు పడనిచో ఇత్తడిపుడకచే సూదిలోనుండు మలినమును పోగొట్టి సూదిని బొటనవ్రేలిచే పుచ్చుకొని ఆయా భాగములకు అనగా చర్మమునకు, కండరములకు, రక్తనాళములకు, నరములకు ఏరీతిగా నీయవలెనో జాగ్రత్తగా పరిశీలించి చేయవలయును.

సూదిని పెద్దజంతువుల చర్మములోనికి గుచ్చుట కష్టముగాన గంటుపడకుండ నాలుగైదు పర్యాయములు గుచ్చకుండ దానిని ఎక్కువ బాధించకుండ జాగ్రత్తగా మిక్కిలి బలముతో ఒక్కపర్యాయమే గుచ్చుట మంచిది. కాబట్టి ఎడమచేతితో చర్మము పట్టుకొని కుడిచేతి బొటన వ్రేలితో సునాయాసముగా గుచ్చవలెను. ఇంజెక్షన్ చేయు

నపుడు పరిశుభ్రమైన బట్టలద్దాలి, చురుకుదనముగా, నిశ్శబ్ద
ముగా నుండవలెను. అట్లు నిశ్శబ్దముగా నుండనియెడల పశు
వులు బెదరును. మనుష్యులు గుమిగూడుదురు. అట్లు కూడుట
వలన అపాయములు కలుగును. టీకాలు వేయుమందును
జాగ్రత్తగానుంచుకొని నలకలులేకుండ, ఎండతగులకుండ, తడి
గాలి సోకకుండ, సూక్ష్మజీవులు జేరకుండ నుండుచోట దీనిని
భద్రపరచవలెను. ఈ నలకలుపడిన రసమును శరీరమునందు
ప్రవేశపెట్టినయెడల గసపటుత్వము తగ్గుటయేగాక రక్త
దోషముకలిగి కంతులు గడ్డలు పుట్టును.

### —• యింట్రివీనస్ ఇంజెక్షన్సు •—

### (Intra-venous Injections)

అనగా రక్తనాళములో చేయబడును. ధమలనియు, శిర
లనియు, రెండువిధములుగా నాడులుండును. ధమల యందలి
రక్తము ఎఱ్ఱగా మెరయుచుండును. శిరల యందలి రక్తము
నలుపుబారి ఎరుపుగా నుండును. హృదయకోశమునుండి,
ధమలు పరిశుద్ధ రక్తమును దెచ్చి దేహముయొక్క సమస్త
భాగములందు తిరిగి, తనయందుగల జీవపదార్థమును, శరీరమున
కిచ్చి తాను చెడి నల్లబడి శిరలను పచ్చునరములగుండ, ప్రవ
హించి హృదయమునకు చేరుకొనును. హృదయమునుండి
యీచెడిన నెత్తురు దొబ్బ లేక దొమ్మయందు పరిశుద్ధమై
యెఱ్ఱని రక్తముగా మారి గుండె మార్గముగా ధమనులలోనికి
వచ్చి శరీరముయొక్క వివిధ భాగములలోనికి పోవును. కావున
శిరావస్థి సిరలయందు చేసిన అది వెంటనే హృదయములోనికి



వెళ్లి అచట పరిశుద్ధరక్తములో కలిసి దేహముపై పనిచేయు
టకు మొదలిడును.

### —• ఇంట్రిస్పైనల్ యింజక్షను •—

### (Intra-spinal Injection)

వెన్నెముకలోనుండు వెన్నుపాముల యందు చేయబడు
వస్థి. ఈ వస్తి తత్క్షణము మెదడు భాగమునకు పనిచేయును.

### —• ఎనీమాచేయుట (Enema) •—

ఎనిమా చేయుటలోపలురకములుగలవు. సామాన్యముగా
మందులనిచ్చియే విరేచనముల గావింపవచ్చును గాని శీతలము
జేసిగాని అతివేడిచేసిగాని రక్తసంబంధమైన వ్యాధులవలనగాని
పాడిపశువులకు విస్తారముగా మేపినపుడు బలహీనతవలన మలము
లోపలినుండి బయటకి రాక బాధపడుచున్నప్పుడును శీతా
కాలములో దూడలు పాలుత్రాగుటలో ఎక్కువ తక్కువలను
బట్టిగాని మలము పిట్టనుగట్టును. పెద్దరోగములు 107 డిగ్రీలు
జ్వరమున్నప్పుడు మలము పోగొట్టుటకు ఎనీమా చేయవల
యును. కాబట్టి జాగ్రత్తగా పరిశీలించి ఏ యే వ్యాధులలో
ఏ యే ఎనీమాలు చేయవలయునో సరిగా గ్రహించి చేయవల
యును.

### —• పెద్దపశువునకు ఎనిమా చేయుట •—

సామాన్యముగా ఆబోతు ఎద్దు దున్న గేదె మొద
లగు జంతువులకు ఎనిమా చేయునప్పుడు నాలుగు దుక్కిటి
కాళ్లను తీసికొని రెంటి రెంటికి లంకెవేసి ముందరిభాగమందు

రెండు కాడులను వెనుక డొక్కల భాగమందు రెండు కాడులను క్రిందగా పోనిచ్చి నాలుగు కాళ్లకు 4 గురు మనుష్యులను రప్పించి గట్టిగా నొక్కమని చెప్పి తలకు త్రాడువేసి గుంజకుకట్టి సరియైన పొజిషనులోనుంచి డాక్టరుగారు యీ దిగువరీతిగా ఎనీమా చేయవలయును.

—♦ ఎనీమాకు ముందు పరీక్షించవలసిన విషయములు ♦—

పశువు భయపడుచున్నదియు లేనిదియు కాళ్లను భూమి మీద సరిగా ఆనించినదియు లేనిదియు చెవుల మొదళ్లను పరిశీలించి చల్లగానున్నవో వేడిగానున్నవో కనుగొనవలయును. కాళ్ళను గట్టిగా నొక్కనీయకుండా అంటీఅంటనట్లుగా నొక్కించునట్లుచేయవలెను. పశువు అటునిటు ఒరగుచున్నది లేనిది కనుగొనవలెను. ఒక వేళ మూత్రముపోయునపుడు ఆ ధార మీద మన కాళ్లు పెట్టి వేడిగానున్నది, చల్లగానున్నది కనుగొనవలెను. సాధుత్వముగల పశువులకు ఎనీమాచేయవలసివచ్చినప్పుడు 4 కాడులు వేయకుండగనే 4 గురు మనుష్యులుడొక్కలదగ్గర తలదగ్గరనొక్కిపట్టి ఎనీమా చేయవచ్చును. ముందు ధర్మామీటరు తీసికొని పశువు ఆసనములో పెట్టి ఎంతజ్వరమున్నదో కనుగొనవలెను. 100 డిగ్రీలజ్వరమున్నచో ఎనీమా చేయరాదు. 107 డిగ్రీలవరకు కూడ చేయకూడదు. ఇట్టి సమయములలో చేసినయడల ఎక్కించిననీరు లోపలనే యుండి బయటికి రాక సంధిపుట్టి చనిపోవును. బలహీనముగానున్నప్పుడు పశువునకు ఎనీమా చేయకూడదు. ఎందుచేతనన ఎనీమాచేసిన 10 నిమిషములలోనే నీరు లోపలినుంచి బయటకు పోవలెను.



అందుచే పశువుబలహీనతవలన ముక్కలేకపోవుటచేత నీరు బయటికి రాక సంధించును.

—♦ ఎనీమాచేయు పద్ధతులు ♦—

1 వేడినీటితో చేయుట
2 సబ్బునీటితో చేయుట.
3 నూనెతో చేయుట.
4 చేతితో చేయుట.
5 సిరంజితో చేయుట.

పశువులకు 4 పైంటులుగాని (అర్ధశేరు) 6 పైంటులుగాని 8 పైంటులుగాని నీరుపట్టు ఎనీమా డబ్బాలు ఉపయోగించవలెను. చిన్నపశువులకు 2 లేక 4 పైంటుల డబ్బాలుపయోగించవలెను. ఈడబ్బాలకు 2 గజముల రబ్బరుగొట్టములు తగిలించవలెను. పశువును పైన చెప్పినరీతిగా నిలబెట్టి డబ్బానిండ నీరుపోసి బారుగల మనుష్యుని పట్టుకొనమనిచెప్పి పశువు కంటె గజము ఎత్తు మట్టములోనుంచి ట్యూబును ఆసనములోనికి నెమ్మదిగా ఎక్కించవలెను. ఎక్కించిన తర్వాత పశువు ముక్కుచుండును. అట్లు తినుకుటవలన రబ్బరుగొట్టము లోపలికి పోక బయటనే యుండును. అట్టి సమయములందు మనము ఆచివర రబ్బరును చేతివేలిచే నెమ్మదిగా ఆసనములోనికి పోనిచ్చి చక్కలిగింత పెట్టి మలప్రేగువరకు పోనిచ్చి గొట్టమును తేలికగా నొక్కవలెను. అప్పుడు నీరు లోపలి ప్రేగులన్నిటికి చిమ్మును. ఆ ప్రేగునిండినతర్వాత బయటకు వెడలగ్రక్కును. అప్పుడు ట్యూబునుతీసివేసి దూరముగానుండి

మలము ఎంతపడుచున్నదియు ఏరంగుగా పడుచున్నదియు దానిలో జీర్ణముగాని గింజలుగాని పురుగులుగాని జిగురుగాని రక్తముగాని చూచుచుండవలెను. ఇంకను మలిన మున్నదని అనుమానమున్నపుడు మరల నీరెక్కించవలెను. ఈరీతిగా మలినము పోవువరకు రెండు మూడుసార్లు చేయవలెను. ఎనీమా చేయునపుడు వైద్యుడు బట్టలమీదపడకుండ జాగ్రత్తగా నుండవలెను. ఎప్పటికప్పుడే సబ్బునీటిలో చేతులను శుభ్రము చేసికొనుచుండవలెను. రబ్బరుట్యూబులో పేడ యిరుకుకొన్న యెడల దానిని కడిగి మరల యెక్కించవలెను.

—♦ వేడినీటితో చేయుట ♦—

రైతుల ఆతురతనుబట్టియు పశువుల బాధనుబట్టియు వేళకు సరియైన వేడినీరు దొరుకకపోవుటవలనను ఎనీమా చేయుటలో లోటుండవచ్చును. చన్నీళ్లచే మాత్రము ఎనీమా చేయరాదు. మిక్కిలి జ్వరముగానున్న పశువునకు చెరువు నీటితోను, భావినీటితోను ఎనీమా చేయరాదు. ఎందుచేత ననగా ఆ నీటిలో సూక్ష్మజీవు లుండును. ఇంతియే కాకుండ చన్నీళ్లచే ఎనీమా చేయుటవలన పేగునకు చురుకుదనము లేక చలిగా నుండును. అంత్రము ముడుచుకొని పోవును. చన్నీళ్లచే ఎనీమా చేసిన వేడినీటి అంత చులకనగా బయటికి వచ్చునంత శక్తిని అడ్డపరచును. ఇంతియే కాకుండ పశువునకు పెంపగేచరులేక బాధపడుచున్నపుడు చన్నీళ్లచే ఎనీమా చేసిన సంధిపుట్టి మరణించును. కాబట్టి సాధ్యమైనంతవరకు వేడినీటిచేగాని, గోరువెచ్చని నీటిచేగాని



అంత సకాలమునకు దొరుకక పోయినచో కాచిచల్లార్చిన నీటిలో కొంచము పర్మాంగ్నేటు కలిపి ఎనీమా చేయవచ్చును.

—♦ సబ్బునీటితో ఎనీమా చేయుట ♦—

సన్‌లైట్ సోపుతోగాని బోరాక్సు వైట్ సోపుతోగాని అత్తరులు కలువని మెత్తని సోపులచేగాని ఎనీమా చేయవచ్చును. 100 భాగముల నీటిలో 10 భాగముల సబ్బును కలిపి ఎనీమా చేయవచ్చును. చన్నీళ్లచే కలిపి ఎనీమా ఎంతమాత్రము చేయరాదు. అట్లుచేసినయెడల ప్రేగులలో యీసబ్బు నలకలు దిగబడి క్రిమిని బుట్టించును. మిక్కిలి మలబద్ధకముగా నుండి పేడ దుర్వాసనగా నుండి అతివేడి చేసినప్పుడు గోరువెచ్చనినీటిలో తగినంత సబ్బుకలిపి ఎనీమాచేయుట వలన మంచి సుగుణముకలుగును. ఇంతియే కాకుండ ఎనీమాచేయు వైద్యుని చేతులుగూడ నిష్కల్మషముగా నుండును.

—♦ తైలములతో ఎనీమాచేయుట ♦—

పశువునకు 107 డిగ్రీలు జ్వరముండి ముడ్డితీపుండి బాధపడుచున్నప్పుడు 50 భాగముల నీటిలో 5 భాగముల గ్లిసరైన్ గాని కాస్టర్ ఆయిల్ గాని లేక చిట్లాముదముగాని కలిపి నెమ్మదిగా ఆసనములోనికి ఎక్కించుచు మలముకరుగనిచో తీసివేయుచు ఈ నీటిని ఎక్కించుచుండవలెను. లోపలనున్న చెడుపదార్థమంతయు కదలి బయటికి త్రోసివేయును. శీతాకాలములో దూడలు పాలఎక్కువతక్కువలనుబట్టి మలబద్ధ

కము కలిగి పేడవేయుటకు బాధపడుచుండును. ఇంకను పేడను వేయుటకు రైతులు గోలిమిడాకు గోంగూర ఆముదము శొంఠి మున్నగునవి పెట్టుటవలన అతివేడిచేసి పిట్టముగట్టును. అట్టి సమయములందు ఈ నీటిచే ఎనీమా చేసినయెడల శుభ్రముగా పడిపోవును. కాబట్టి మలము గట్టిగా నున్నప్పుడు పిట్టము కట్టినప్పుడు ఈ ఎనీమాచేయుట మంచిది.

### —♦ చేతితోతీయుట ♦—

ఒక్కొక్క సమయములో తడితరగ్రామములు వెళ్ళినప్పుడు పేడవేయకుండ బాధపడు పశువులను రైతులు చూపుదురు. అట్టి సమయములందు ఎనీమాడబ్బాగాని తడితర పనిముట్లుగాని యుండవు. అప్పుడు సబ్బునీళ్లు తయారుచేసికొని ముందు కొంచెము ఆముదము చేతికిపూసికొని చేయి నెమ్మదిగా ఆసనములో పెట్టి నెమ్మదినెమ్మదిగా పేడను తీయుచుండవలెను. తదుపరి యింకను అనుమానమున్నయెడల లోపలికి మీ అనుభవముమీద మందీయవలెను. సాధ్యమైనంతవరకు ఆగ్రామములో ఎనీమా డబ్బాయున్నదిలేనిది కనుగొనవలెను. అంతకు దొరకనిచో మీదగ్గరనుండు గ్లిసరైన్ సిరంజిచేగాని రికార్డుసిరంజిచేగాని 40 లేక 50 పర్యాయములు సబ్బునీరు నెక్కించిన మలము పడిపోవును. ఈపద్ధతి దూడలకు మిగుల తేలికగానుండును.

---

# ప్రముఖులఅభిప్రాయములు

శ్రీరాములుచౌదరిగారి పశుసేవను గూర్చి చేయుచున్న కృషికి
నేను మిక్కిలి సంతసించుచున్నాను. వీరు సామాన్యఆపరేషన్సు, ఔష
ధములిచ్చుట కూడ చేయుచున్నారు. అంటువ్యాధులవిషయమై రైతులకు
బోధించుచున్నారు. నోరులేనిపశువులకు మిగుల కష్టించియు, మిక్కిలి
యుత్సాహముతో సేవజేయుచున్నారు. ఎట్టి ప్రోత్సాహమునకైనను అర్హులు.

(సం) సి. వి. రత్నం,
కృష్ణా గుంటూరు జిల్లా వెటరినరీ ఆఫీసర్.

---

చౌదరిగారిచే స్థాపింపబడిన ఆయుర్వేదపశుచికిత్సాలయమును సం
దర్శించితిని. చికిత్సలవిషయమై చాల తృప్తికరముగా నున్నది. పశుసం
క్షణవిషయమై వీరు తీసికొనుచున్న శ్రద్ధ అపారము. ఎట్టిప్రోత్సాహము
కైనను అర్హులు.

(సం) కె. బి. నటేశయ్యరు,
జిల్లా పశువైద్యఆఫీసర్

---

శ్రీరాములుగారి చికిత్సాలయమును చూచితిని. ఇది క్రమపద్ధ
అభివృద్ధిజెందుచున్నది. మూగజీవులకు వీరొసంగురక్షణ మిగులప్రశం
యము. ఆయుర్వేదపశువైద్యగ్రంథములు వ్రాసి తత్సంబంధమైన వై
మును వీరు అభివృద్ధిపరచిరి. అన్ని ప్రాంతములవారు తగినసహాయ
చేయుదురుగాక.

(సం) ఆర్. వీరాస్వామి,
వెటరినరీ అసిస్టెంటుస

---

చౌదరిగారు ఆయుర్వేదౌషధములచేతనే చికిత్సలు చేయుచున్నారు. పశువైద్యశాస్త్రమునందు అనుభవము పొందినవారై తదితరజిల్లాలనుండి రాబడిన విద్యార్థులకు బోధించుచున్నారు. ఈ సంవత్సరము గవర్నమెంటువారిచే రిజిస్టరు చేయబడినందువలననే చాలమంది విద్యార్థులు విద్యనభ్యసించుచున్నారని తెల్పుట సంతోషము. అంటువ్యాధులయందు కూడ వీరికి పరిచయము కలదు.

కె. యం. పేరనన్,
వెటరినరీ అసిస్టెంటు సర్జన్.

---

శ్రీరాములుచౌదరిగారిచే నడుపబడుచున్న నిఖిలాంధ్రాయుర్వేద పశువైద్యకళాశాలను, పశుచికిత్సాలయమును చూచి మేము చాలఆనందపడుచున్నాము. కాలేజీలో చాలమందివిద్యార్థు లున్నారు. వీరిని ఆయుర్వేద పశువైద్యపద్ధతులమీద తర్బీతు చేయుచున్నారు. చౌదరిగారు చికిత్సలు చక్కగా చేయుచున్నారు. ఎట్టిప్రోత్సాహమునకైనను అర్హులు.

యన్. వి. శ్రీధరరావు,
వెటరినరీ సర్జన్, జి. యం. వి. సి.

యస్. శ్రీనివాసరావు,
మ్యునిసిపల్ వెటరినరీ అసిస్టెంటు సర్జన్.

---

చౌదరిగారిచే స్థాపింపబడిన చికిత్సాలయము చూచితిని. నవీనపద్ధతులతో నడిపింపబడుచూ నోరులేని వేలకొలదిజంతువులను రక్షించుచున్న నూతనోద్యమును. ప్రశంసార్హమగు వారి యుద్యమము జయముగాంచుగాక.

కె. గురుమూర్తి,
అగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటరు.

---

శ్రీరాములుచౌదరిగారిచే నడుపబడుచున్న పశుచికిత్సాలయమును, పశువైద్యకళాశాలను దర్శించితిమి. ఆంధ్రదేశములోనేగాక రాజధానిలో కూడ వేరొకసంస్థ లేదు. వీరిపట్టుదల, మేధాశక్తి అపూర్వము. ఇట్టి సంస్థలను ఆధారము చేసికొనినగాని గ్రామపునరుద్ధారణకు మనరాజకీయవేత్తలు పెద్దలు పడుశ్రమ పరిపూర్ణఫలమునొందదు. ఈ సంస్థ అన్నివిధముల అభివృద్ధిజెందుగాక అనికూడ అభిప్రాయము.

వి. బుధవేశ్వరరావు,
డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,
2 వ సర్కిల్, గుంటూరు.

యస్. శివరామపాత్రో,
అగ్రికల్చర్ ఆఫీసర్.

---

చౌదరిగారి కళాశాల, చికిత్సాలయములను చూచితిని. వారుచేయుచున్నపని చాల అత్యద్భుతముగానున్నది. గ్రామపునర్నిర్మాణమునకు దగినటుల ఈసంస్థలు పనిచేయుచున్నవి. వీరు దిగ్విజయమును పొందుదురుగాక.

చంద్రశేఖరం,
డిప్యూటీరిజిస్ట్రార్
కో-ఆపరేటివ్ సొసయిటీస్.

---

చౌదరిగారి చికిత్సాలయము పరిశీలించితిమి. పశుసంరక్షణవిషయమై చౌదరిగారు అనేకరీతులుగా చాల శ్రద్ధతీసికొనుచున్నందులకు మేమెంతయు సంతసించుచున్నాము.

డి. సదాశివరెడ్డి,
మద్రాసుప్రెసిడెన్సీ డిప్యూటీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్.

యం. అబ్దుల్ఆలీ,
కృష్ణాజిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్.

---

ఆయుర్వేదపశువైద్యమునం దీమాత్రపుకృషి మిత్రుడుసల్పుచుండు టెంతో ప్రీతికరమైనవిషయము. వీరొసగు పశువైద్యవాఙ్మయము ఆంధ్ర దేశమునకును, రైతునకును మిగుల ప్రయోజనమైనది.

బి. రామయ్య,
ఎ. డిమాన్‌స్ట్రేటర్.

---

ఆంధ్రదేశములో ఆయుర్వేద పశుచికిత్సాలయములుగాని, ఆయుర్వేద పశువైద్య కళాశాలలుగాని సరియైన ఆయుర్వేద పశువైద్య గ్రంథములుగాని యింతవరకు లేవనియే చెప్పవచ్చును. ఇట్టి సమయములో "అభినవ సహదేవ" శ్రీరాములు చౌదరిగారు పై సంస్థలను తన స్వయంకృషిచే వృద్ధిలోనికి తీసికొనివచ్చుచున్నందులకు ఆంధ్రదేశములోనున్న ప్రజలందరు గర్వింపతగిన విషయము. వీరి కాలేజికూడ చాల వృద్ధిలోనున్నది. స్థానిక సంస్థలుకూడ స్టయిపెండ్సుయిచ్చి విద్యార్థులను ఈ కాలేజికి పంపుచున్నారనిన ఆంధ్రదేశమున కెంతలాభముగలదో చదువరులే గ్రహించుదురుగాక. ఇంకను తరగతులవారీగా 20 పశువైద్యగ్రంథములు వ్రాసినారంటే ఎంతగొప్పమేధావంతులో పాఠకులే గ్రహించుదురుగాక. వీరి గ్రంథములు త్వరలో అప్రూవ్ చేయించి అన్ని పాఠశాలలలోను పెట్టించిన చాల ఉపయోగకరముగానుండును. నూతనముగావచ్చిన కాంగ్రెసుమంత్రులు ఈ కళాశాలను రికగ్నయిజు చేయించి అన్ని ఫిర్కాలలోను ఈ ఆయుర్వేద పశువైద్యమును వ్యాపింపజేయగలరని నా నమ్మిక.

ఎ. వి. రామలింగపాట్నాయక్,
యం. బి. బి. యస్.

---

డాక్టరుగారి స్వగృహమున ఒక పెద్దహాలులో పశుచికిత్సాలయము స్థాపించబడి వివిధపరికరములచే సమకూర్చబడియున్నది. పేదలనక భాగ్యవంతులనక అందరికి నుచితముగా చికిత్సలుచేయు ఇట్టి సంస్థ మరెచ్చటను లేదు. ఔషధములు తయారుచేయుటయేగాక డాక్టర్ గారు పశురోగములను, దేహతత్వములను బోధపరచుటకు అనేకపటములు, చిత్రపటములు కూడ తయారుచేసినారు. పశువైద్యశాస్త్రమునందు శిక్షను గఱపుటకై



ఆయుర్వేద పశువైద్యకళాశాలను గూడ వీరు నడుపుచున్నారు. ఈ సంస్థ యెంత ప్రజాదరణమును బడసినదో ఇతర జిల్లాలనుండి ఈ కళాశాలలో జేరుటకు వచ్చినవారివలన తెలియుచున్నది. పదునొకండవ కమ్మ మహాజన సభయందు చౌదరిగారి సేవకై మెచ్చి వారిని "అభినవసహదేవ" అను బిరుదముచే బహూకరించిరి. ఈ బిరుదమునకు వీరెంతయు అర్హులు. వీరు పశువైద్యమునందు చేసిన కృషి, సేవయు, మంత్రులు, జిల్లాబోర్డు అధ్యక్షులు, గవర్నమెంటు పశువైద్య ఉద్యోగస్థులు, పెద్దపెద్ద భూస్వాములు మున్నగువారిచేత పొగడ్తగాంచినవి. పశువైద్యమునందు పురాతనపద్ధతులన్నియు మార్చి ఆధునికపద్ధతులపై వైద్యముచేయు ఇట్టి డాక్టరుగా రుండుట మనమెంతయు గర్వించవలసిన విషయము.

చౌదరిగారి గ్రంథములను, ప్రతిగ్రామ పాఠశాల పుస్తకభాండాగారమునకు, ప్రతిఆయుర్వేద చికిత్సాలయమునకు సప్లయిచేయుటవలన స్థానికసంస్థలుచేయు అమూల్యసేవకు మేరలేదని మదరాసు శాసనసభాధ్యక్షులగు గౌ॥ బి॥ రామచంద్రారెడ్డిగారు వెల్లడించిన అభిప్రాయముతో నేనును పూర్తిగా ఏకీభవింతును. చౌదరిగారి ఉత్కృష్టసేవకై వారి నభినందించుచు వారి సంస్థాభ్యుదయమునకై నేను కోరుచున్నాను.

వి. సత్యనారాయణ,
తహశ్శీల్‌దారు, గుడివాడ.

---

ఈ చికిత్సాలయము నెంత ప్రోత్సహించిన అంతమేలు. ఆధు పద్ధతులతో నడుపబడుచున్నది. అంటువ్యాధుల నివారింపగలశక్తి ఈ త్సాలయమునందు గలదు. ఈసంస్థ జయప్రదముగా సాగుగాక.

శ్రీ రాజారావు,
తహశ్శీల్‌దారు, గుడి

---

నేడుదయమున అంగలూరులో నెలకొల్పబడిన ఆయుర్వేద పశు చికిత్సాలయమును చూడగలిగినందులకు చాల ఆనందించుచున్నాను. ఈ సంస్థవిషయమై చౌదరిగారు చాల శ్రద్ధవహించుచున్నారు. వీరి పరిశ్రమ ఫలించి యీ సంస్థ మరికొన్నిటికి ఆదర్శప్రాయమై చిరస్థాయిగా వెల యుచు లోకల్ బోర్డులయొక్కయు, భూస్వాములయొక్కయు సహాయ మునకు ప్రథమార్హమై యుండును.

యన్. నరసింహరాజు,
తహశ్శీల్ దారు, గుడివాడ.

---

శ్రీరాములుచౌదరిగారు మూగజీవులకు ఆయుర్వేద పద్ధతులతో చికిత్స చేయుచున్నందులకు సంతోషించుచున్నాను. కొందరు విద్యార్థులు వారు స్థాపించిన పాఠశాలలో తర్ఫీయదగుచున్నారు. త్వరలో గవర్న మెంటువారు రికగ్నయిజు చేయుట మంచిది.

సి. హెచ్. వెంకటేశం,
డిప్యూటీ యిన్ స్పెక్టరు ఆఫ్ స్కూల్సు.

---

రైతుల క్షేమమునకై, వారిపాడిపంటలవృద్ధికై వారి గడపలపనిమికై, వారి స్త్రీలహృదయవికాసమునకై యుపయోగపడు ఈ పశువైద్యచింతా మణిని తుద కిప్పటికైనను మన చౌదరిగారు ఈ రూపముగా నిచ్చినందులకు సంతసము.

ప్రొఫెసర్, జి. రంగనాయకులు,
బి. లిట్. (అక్సుఫర్డు), యం. యల్. ఎ.

---

శ్రీరాములుచౌదరిగారు ఆదర్శప్రాయమగు వైద్యశాలను స్థాపించి ...యముగ నెల్లరకు దగు అనుభవముల విశదపఱచి ఆంధ్రదేశమున కాద ...కు డాయె ననుటలో నతిశయోక్తి లేదు.

కల్లూరి చంద్రమౌళి,
బి. యస్, సి. (వ్యవ), బర్డీస్, యం. యల్. ఏ.

---



శ్రీకృష్ణాజిల్లాబోర్డువారు యీ ఆయుర్వేద పశు చికిత్సాలయ సంస్థకు రు 500-0-0 విరాళ మొసంగుట చాలసంతోషమైన విషయము. ఈవిరాళము ప్రతిసంవత్సరము నొసంగబడునని నేను తలంచెదను. గవర్న మెంటువారు యిటువంటి సంస్థలకు యెల్లకాలము కొంత ధనసహాయమును చేయుట చాలసమంజసము. ఈసంస్థ జయప్రదముగా సాగుచుండుగాక.

పి. వి. నారాయణ,
డెలిగేటు ప్రెసిడెంటు, కృష్ణాజిల్లాబోర్డు.

---

రైతాభ్యుదయముకొరకు స్థాపించిన పశుచికిత్సాలయమును గూర్చి యు వారినిర్మలత్వమును, నిష్పాక్షికత్వమును గూర్చియు వచించుటకు, గుణగ్రహణము చేయుటకు నెంతయు ఆనందించుచున్నాను. వీరు నడుపు చున్న పశువైద్యశాల కడుశుభ్రముగ నున్నది. మందులకొదువయుండదు. వారి వైద్యశాల రిజస్టరు వారికున్న పలుకుబడిని, ప్రతిదినము వ్యాధినివార ణార్థము వచ్చు పశువులసంఖ్యను, స్పష్టముగా సూచించుచున్నది.

వర్ఘూర్ ఆరేపమ్,
జిల్లా ఆరోగ్య శాఖాధికారి.

---

ఆయుర్వేదశాస్త్రపద్ధతిని శ్రీ చౌదరిగారు పశువులకు చేయుచున్న సేవ ప్రశంసనీయము. ప్రభుత్వమువారును స్థానికసంస్థలును సర్వవిధముల సహాయపడి యీయుద్యమమును ప్రోత్సహించుట అవసరము. అందుకు ఈచికిత్సాలయము అర్హతపొందినది. సర్వేశ్వరుడున్ను ఆశీర్వదించుగాక

తుర్లపాటి వెంకటేశ్వరరావు,
బారిష్టర్, జిల్లాబోర్డుమెంబరు

వి. కనకబాపయ్య,
అడ్వకేట

వి. రామకోటయ్య,
బి. ఎ., బి. యల్

---

## లింగం వీరభద్రయ్యగారు, బి. ఏ. (ఆక్సుఫర్డు)
## బ్యారిష్టర్.

మనదేశము వ్యవసాయముమీద చాలవర కాధారపడియున్నది. రైతులకు పశువులుమూలము. కొన్ని సంవత్సరములనుండి వ్యవసాయమున కాధారభూతమైన పశువులను తగినట్లుగ పోషించుటయు జరుగుటలేదు. శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములుచౌదరిగారు పశువుల సంరక్షణకు తగిన విద్యను సంపాదించి పుస్తకములరూపమునను తమ వైద్యశాల మూలమునను రైతులకు సాయపడుచుండుట మిక్కిలి ప్రశంసాపాత్రము. రైతుబిడ్డలగు వీరు రైతునకు ప్రాణాధారమువంటి పశువుల సంరక్షణకు పూనుకొనుట మిక్కిలి సమంజసము. వీరి పరిశ్రమ అభివృద్ధిలోనికి వచ్చుగాక యని ఆశపడుచున్నాను.

---

## యస్. నరసింహారావుపంతులుగారు,
## డిప్యూటి యిన్‌స్పెక్టరు, గుడివాడ రేంజి.

నేను శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములుచౌదరిగారి ఆయుర్వేద పశు వైద్యశాలను, వారిచే రచియింపబడిన పలు పశువైద్యగ్రంథములను చూచితిని. వీరు అనుభవ వైద్యముచేతనే యింత యున్నతదశకు రాగలిగిరి. వీరు చేయుపని, కృషి, సేవ యెంతయు నుపయోగార్థమైనవి. ప్రశంసార్హము. వీరికృషి నిర్విఘ్నముగా జయప్రదముగా ఫలించుగాకయని నమ్ముచున్నాను.

---



శ్రీ శ్రీ శ్రీ రాజా యం. వి. అప్పారావుబహద్దరు ఉయ్యూరు
జమీందారుగారును, శ్రీ శ్రీ శ్రీ రాజా శివరామప్రసాద్
బహద్దర్ చల్లపల్లి జమీందారుగారును, శ్రీ శ్రీ శ్రీ
శ్రీమన్నారాయణ అప్పారావు బహద్దరు
గొల్లపల్లి జమీందారుగారును
ఈవిధముగా తెలిపిరి.

మేమున్ను తదితర పెద్దమనుష్యులును కలిసి యీ ఆయుర్వేద పశు చికిత్సాలయ సంస్థను పరిశీలించితిమి. డాక్టరు శ్రీరాములుగారి ప్రయత్న మెంతయు పొగడదగియున్నది. డాక్టరుగారు మిగుల శేముషీ ధురంధరులు. వీరు నిజముగ నీ విషయమునందు జయము పొందుదురని మా యాశయము.

---

## యం. నరసింహారావుగారు, కృష్ణాజిల్లాబోర్డు ఎడ్యుకేషనల్
## ప్రెసిడెంటు, జిల్లాబోర్డు మెంబరు.

డాక్టరు యేజెళ్ల శ్రీరాములు చౌదరిగారిచే స్థాపింపబడి పోషింపబడుచున్న పశుచికిత్సాలయమును సందర్శించితిని. ఈ సంస్థతరఫున శ్రీరాములుగారిచే ప్రచురింపబడు గ్రంథములు కృషీవలుల కెంతో యుపయుక్తమైయున్నవి. డాక్టరుగారి సహజమగు బుద్ధికుశలతయును, స్వానుభవమును వారిని మిగుల జనసమ్మతునిగా నొనరించినవి. జిల్లాతాలూకా బోర్డుల సహాయమునను జనాదరణమునను వారి పశుచికిత్సాలయ సంస్థ యభివృద్ధిలోనికి రాగలదు.

---

శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములుచౌదరిగారు "అనుభవ పశువైద్య చింతామణి" యను గ్రంథమును రచించి వైద్యవాఙ్మయమునకే కాక ఆంధ్రదేశములోని రయితు సముదాయమున కత్యంతమగు మేలొనగూర్చిరి. కలకాలము ప్రేమపూరితమైన కృతజ్ఞతా పాశములతో రయితువర్గమును గట్టివైచుకొనిరి. అనుభవమువలన సంపాదించిన జ్ఞానమును వారు కొంత కాలముగ వార్తాపత్రికల మూలమునను, ఇంతకుపూర్వమే వెలువడిన కొన్ని గ్రంథముల మూలమునను బ్రచురపరచిరి. పశుచికిత్సయందు వీరికెంత యభిలాషకలదో, రయితుల కా జ్ఞానమును బోధించుటకును, అంత యుత్సాహము కల దనుటకు ఈ గ్రంథరచనప్రచురణములవలన గల్గిన శాశ్వతోపయోగమే తార్కాణము. గ్రంథముయొక్క ప్రాశస్త్యము, ఉపయోగము పరికించినంతటనే విదితమగును.

అచ్చటచ్చట గ్రామవాసులలో నుండిన పశు చికిత్సకులు పూర్వాచారములవలన గలిగిన మౌఢ్యముచేత స్వకీయానుభవ విజ్ఞానమును లోకమున కుపయుక్తమగురూపమున శాశ్వత మొనర్పక ఆత్మకుటుంబపోషణమే పరమార్థముగా నెంచి, అర్థసంగ్రహణమే విజ్ఞానసంపాదనమునకు పర్యవసానమని తలంచి, తద్విజ్ఞానమును గుప్తపఱచి మరణించుటచే, అనేక చికిత్సకుల యనుభవలాభము భరతఖండమునకు మఱుగైపోయెను. అట్టి యనుభవమును గ్రంథస్థ మొనర్చుటకు వలయు భాషాపరిచయాభావమువలన కొందఱిజ్ఞానము నిరుపయోగమై శైథిల్యమునుబొందెను.

మన దేశమున పశుగణ మెక్కుడుగా గలదు. రయితులసంఖ్యయు చాల గలదు. ఒక చికిత్సకుని స్వయముగ బోషింపగల పశుగణమును పెంచెడి పెద్దరయితు లెవ్వరును గానరారు. ఒకటి రెండెద్దులను గలిగిన రయితుల సంఖ్యయే యెక్కువగా గలదు. అట్టివారు తమ పశువులకు ధర్మచికిత్స చేయించుకొన గలవారలేగాని ద్రవ్యమొసంగి వైద్యుని పోషణమునకు దోడ్పడువా రరుదు. విపరీతమైన వెలలకు పశువులను కొనుటకు వాడుకపడినట్లు, కొన్నిరూకలిచ్చి వానికి చికిత్స చేయించుకొనుట కింకను రయితులు చక్కగనలవాటు పడలేదు. అదియును గాక ప్రభుత్వమువారిచే నియమింపబడిన "వెటరనరీ" వైద్యుల సంఖ్య మిక్కిలి కొంచెముగా



నుండుటచే వారి వలన నుపయోగము రయితుల కందరికిని అందుబాటులో లేదు. ఉన్నచోటులందును అట్టి వైద్యమునకు ప్రోత్సాహము కలుగకున్నది. "వెటరినరీ" వైద్యము కేవలము హైందవపద్ధతికి విరోధమయినదనియు, అందువలన నిరుపయోగ మయినదనియు ననేకులకు భ్రమ యుంకను గలదు.

ఈ పరిస్థితులను చక్కబఱచుటకు గాబోలు ఆంధ్రరయితు లెక్కువగా లాభపడుటకో యన శ్రీరాములు చౌదరిగారిని శ్రీరామచంద్రుడీ గ్రంథరచనకు బ్రోత్సాహపరచెను. ఈ గ్రంథము యొక్క యుపయోగము త్వరలో నాంధ్రదేశమునకు ఆంధ్రరయితునకు వ్యక్తపడుననుట నిస్సందేహము. ఇయ్యది ప్రతి రయితువద్ద నుండతగినది. ప్రతి గ్రామపాఠశాల పుస్తక భాండాగారములోనుండి స్థానికసంఘములు రయితుసంఘమునకు దోడ్పడుట యవసరము. ప్రతి గ్రామోద్యోగి కార్యస్థానమునందు చౌదరిగారి గ్రంథముల నుంచి రయితులు కోరినప్పుడు చదువుకొనుట కను వేర్పరచినచో ప్రభుత్వమువారును రయితుల కృతజ్ఞతకు బాత్రులయ్యెదరు.

ప్రతి ధర్మాయుర్వేద వైద్యశాలకును స్థానికసంఘము లీ గ్రంథములను సరఫరాచేయుట యుచితము. చౌదరిగారిప్రయత్నమునకు ఫలము రయితు లందరకు ఈ గ్రంథము అందుబాటులో నుండుటయే. వారి గ్రంథములను గల గ్రామ గ్రంథాలయములు రయితులకు మఱింత యుపయోగకారులుగ నుండగలవు.

శ్రీయుత శ్రీరాములుచౌదరిగారికి ఆయురారోగ్యములను దైవము ప్రసాదించి యింక నిట్టి యనుభవచికిత్స గ్రంథములను రచించుటకు ధీసంపదలను గల్గించి దీవించుగాత.

మద్రాసు. } బెజవాడ రామచంద్రారెడ్డి, బి. ఏ.,
యక్సుప్రెసిడెంటు, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలరు

### శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్ జమీందారుగారు, యం. యల్. ఎ., చల్లపల్లి రాజావారు, కృష్ణాజిల్లాబోర్డు ప్రెసిడెంటు.

### పశుసంరక్షణ.

పశుసంతతిని రక్షించుట సాధారణమైన పనిగాదు. పసిబిడ్డలవలెనే నోరులేని పశువులకష్టములనుగూడ వేయికండ్లతో విచారించి కాపాడుకొనవలయును. దానిలో ప్రభుత్వమున కెంతయో బాధ్యతకలదు. ప్రభుత్వమువారుగూడ పశువైద్యాలయములను స్థాపించి రైతులకు సాహాయము చేయుచున్నారు. కాని ఆ వైద్యసహాయ్యము చాలక రైతులు పల్లెటూళ్ళలో చేయబడుచున్న రాక్షసవైద్యముతో తృప్తిపడుచున్నారు. ఈ పద్ధతిని మాన్పించి మానవులవలెనే పశువులనుగూడ సక్రమవైద్యమున సంరక్షించుట ప్రభుత్వమునకును, ప్రజలకును ధర్మమై యున్నది.

### శ్రీరాములుచౌదరిగారి కృషి.

ఈ సత్కార్యమునకు శ్రీయుతులు యేజెళ్ల శ్రీరాములు చౌదరిగారు ముందంజ వేయుట మెచ్చుకొనదగియున్నది. పశువైద్యము వంశపరంపరగా వారికి వచ్చినధనము. వ్యక్తిగతముగా చేయుచున్న వైద్యసాహాయ్యమే గాక ప్రత్యేకముగా నీ వైద్యశాలను స్థాపించి తద్వారా వారు కావించిన సేవ అపారము. ఈచికిత్సాలయ ప్రయోజనముల గమనించియే కృష్ణాజిల్లాబోర్డువారు దీనికి కొంతగ్రాంటును మంజూరు చేసియుండిరి. ఈవైద్యాలయము ప్రారంభింపబడినది మొదలు నేటివరకు జరిపిన సేవను పెక్కురు శాస్త్రవేత్తలు, ప్రభుత్వోద్యోగులు మెచ్చుకొనియున్నారు. ఇచట ఆయుర్వేద చికిత్సయేగాక ఆంగ్లేయవైద్యమును, శస్త్రచికిత్సయు గూడ చేయబడుట గమనింపతగియున్నది. అందువలన రైతులందరు నీవైద్యాలయమును శ్రద్ధగా పోషించుకొనవలయును. మరియును ఇట్టి వైద్యాలయములు ఫిర్కా కొకటిచొప్పున, అధమపక్షము



తాలూకా కొక్కటివంతునైనను స్థాపించుకొని దానివలన తమ పశుగణమును రక్షించుకొనవలయును.

సాహసము మాత్రము సాహాయ్యముగా ప్రారంభింపబడి నేడొక యమోఘ సంస్థగా తయారయిన యీ ఆయుర్వేద పశుచికిత్సాలయము ప్రజాప్రభుత్వముల ఆదరణమును బడసి ఇంతకంటెను మహత్తరముగా రైతుసేవ చేయగలదని ఆశించుచూ విరమించుచున్నాను.

---

శ్రీ యేజెళ్ళ శ్రీరాములుగారు చేయుచున్న పనిని, వారికళాశాలను చూచి అమితానందము పొందిని. ఏవైద్యకళాశాలలోనూ చదువక పెద్దగ్రంథములను చదువుటకు కావలసినంత సామాన్యవిద్యను పాఠశాలలో చదువక స్వయంకృషివలన యింతవిద్యను గడించుట సామాన్యమైన పనిగాదు. విద్యను సంపాదించుటయేగాక దానిని మరలపల్లెలలో విశేష విద్యావంతులుగాని యువకులను చేరదీసి తమవలెనే వారినిగూడ తయారుచేయ నెంచుట స్తోత్రార్హమైనపని. అందులోను నోరులేని పశువులకు సేవచేయ నెంచుటకంటె వుత్తమమైన కార్యము మరొకటిలేదని నాయుద్దేశము. వారి జీవితమునుండి వారుచేయుచున్న పనినుండి సామాన్యజనులు గుణపాఠమును నేర్చుకొనుటయేగాక ప్రభుత్వముగూడ విద్యావిధానమును తయారు చేయుటలోకూడ వీరినుండి నేర్చుకొనవలసినది చాలయున్నదని నొక్కి చెప్పవచ్చును. ఈశ్వరుడు వారికృషికి సర్వవిధముల తోడ్పడుగాకయని కోరెదను.

తల్లాప్రగడ నరసింహశర్మ,
ఆనంద నికేతనం, చాగల్లు ఆశ్రమము, ప. గోదావరిజిల్లా.

---

శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములుగారిచే నడుపబడుచున్న విద్యాలయమును చూచితిని. వీ రీపాఠశాలను నాల్గు సంవత్సరములనుండి నడుపుచుండిరి వీరి విద్యార్థులు పలుతావుల వైద్యాలయముల స్థాపించి ప్రశంశనీయముగ పశుచికిత్సలు చేయుచుండిరి. పశుపోషణనుగూర్చి, వుపన్యాసములతో మాత్రం ప్రొద్దుపుచ్చుచు తగినంతగ పశువైద్యసహాయమును ప్రభుత్వమువారు చేయుటలేదను సంగతులు నిర్వివాదమైనది. అట్టి లోటును పూర్తిచేయుటకు శ్రీ చౌదరిగారు ప్రయత్నించుచున్నందుకు నేను వారిని ప్రశంసించుచున్నాను. యీ విద్యాలయమున శిక్షణము చెందిన విద్యార్థులచే వైద్యాలయముల నేర్పాటుచేసి తగిన ప్రోత్సాహమును చేయ ఆంధ్రులను హెచ్చరించుచున్నాను.

గొట్టిపాటి బ్రహ్మయ్య,
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి.

---

శ్రీయుత యేజెళ్ల శ్రీరాములుగారిచే నడుపబడుచుండిన ఆయుర్వేద వెటరినరీ డిస్పెన్సరీని గాంచి ముదంబందితిని. అనేక పశురోగములను కుదుర్చుచు శ్రీరాములుచౌదరిగారు ఖ్యాతివహించి యుండిరి. వీరు పశువులపాలిట దైవమని చెప్పవచ్చును. వీరు పశువ్యాధులను గూర్చియు, వాటినినివారణ మార్గములను గూర్చియు, పత్రికలకు వ్యాసములు వ్రాయుచు, తద్వారా పశుచికిత్సామార్గములను లోకులకు వెల్లడిచేయుచు దేశోపకారులగుచున్నారు. యీ వైద్యము తమలోనే యంతమొందకుండ దేశమున విరివిగ వ్యాపించులాగున పాఠశాల నొకదానిని సాగించుచు, విద్యార్థులనుగూడ నీ విద్యయందు తయారుచేయుచు, నీ వైద్యమును నలుదెసల వ్యాపింపజేయు తలంపుగలిగి చక్కని కృషి చేయుచున్నారు. పైగా నీ వైద్యమును గురించి పెక్కుగ్రంథముల రచించియుండిరి. వీరి యుద్యమములన్నిటికి జయమును గోరుచు, జయమొసంగ భగవంతుని ప్రార్థించుచున్నాను.

కొడాలి శివరామకృష్ణారావు,
ఆంధ్రపత్రిక సహాయ సంపాదకుడు.

---

ఆయుర్వేద పశువైద్య గ్రంథమాల, అంగలూరు(కృష్ణాజిల్లా

అయ్యా !

ఈ దిగువచూపించు పశువైద్య గ్రంథములన్నియు నూతన విధా
ముతో ప్రకటింపబడెను. ఆయుర్వేదపశువైద్య కళాశాల విద్యార్థులకున
ప్రయివేటు పరీక్షలకు హాజరగువారికిని, రైతుసోదరులకు, గ్రామములల
నాటువైద్యము చేయుపశువైద్యులకు, అన్ని గ్రామ పంచాయతీలకు, పుస్త
భాండాగారములకు, కో-ఆపరేటివ్ సొసయిటీలకు, ఆయుర్వేద వైద
శాలలకు అనుకూలమగునటుల తేలికభాషలో ప్రతిప్రయివరీ విద్యా
అర్థమగునటుల ప్రకటింపబడెను. ఈ దిగువ గ్రంథములన్నియు ఒకేసా
తెప్పించుకొనువారికి రు 10-0-0 లకే ఈయబడును.

| | | |
|---|---|---|
| 1 | అనుభవ పశువైద్య చింతామణి | 1- 8 |
| 2 | ద్రవ్యజ్ఞానము | 0-12 |
| 3 | ఆంగ్లేయ పశువైద్య వస్తుగుణదీపిక | 0-12 |
| 4 | శస్త్రచికిత్స | 1- 0 |
| 5 | అంటువ్యాధులు | 1- 0 |
| 6 | నేత్రచికిత్స | 0- 8 |
| 7 | ప్రసవతంత్రము | 0-12 |
| 8 | వత్సభృత్యము | 0-12 |
| 9 | విషతంత్రము | 0- 8 |
| 10 | పాడిపరిశ్రమ | 0-12 |
| 11 | రాక్షసవైద్యము | 0- 8 |
| 12 | పశుజాతులు | 0- 8 |
| 13 | పశుగ్రాసము | 0-12 |
| 14 | ప్రాచీనపశుసంరక్షణ | 0- 8 |
| 15 | పశురోగ విజ్ఞానము | 0- 8 |
| 16 | భేషజకల్పము | 0- 8 |
| 17 | స్వాస్థ్యవృత్తము | 0- 8 |
| 18 | పశుచికిత్సాసారము | 0-12 |
| 19 | శారీరశాస్త్రము | 0-12 |
| 20 | పశుపరీక్ష | 0- 8 |

# ఆంధ్రజాతీయ పశువైద్య కళాశాల

(రిజిష్టర్డు)

కొద్దికాలములో రికగ్నయిజు అగుటకు సిద్ధముగా నున్నది. ఈ సంవత్సరము ఆంధ్రజిల్లాలనుండి 40 మంది విద్యార్థులువచ్చి చదువుచున్నారు. ఇచ్చట తర్ఫీదై వెళ్లినవారికి స్థానికసంస్థలు విరివిగా గ్రాంటులనిచ్చుచున్నవి. కొన్నిజిల్లాబోర్డులు స్టయిపండ్లనిచ్చి మాకళాశాల ట్రయినింగునకు పంపుచున్నారు. ఇంకను ప్రయివేటు పరీక్షలుగలవు. పశువైద్యవిశారద, పశువైద్యప్రవీణ యను పరీక్షలు గలవు. ప్రాథమికోపాధ్యాయులకు, రైతుబిడ్డలకు, నిరుద్యోగులకు మంచిఅవకాశము. విషయములు తెలిసికొనగోరువారు ప్రాస్పెక్టస్‌కు వ్రాయుడు.

కళాశాల ప్రిన్సిపాల్,

అంగలూరు, (కృష్ణాజిల్లా.)